
# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**వెలిగొండతో ఉదయగిరి బత్తాయి రైతులకు కొత్త భరోసా**
- హార్టీకల్చర్ హబ్‌తో లక్షలాది మంది రైతులకు ప్రయోజనం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

10

# పెత్తందార్లం కాదు... ప్రజలకు సేవకులం

- ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదు... నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన
- దూసుకెళ్తున్న డబుల్ ఇంజన్ పాలన... జెట్ స్పీడ్ వేగంతో అభివృద్ధి
- గ్రామాభివృద్ధిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేశారు
- ఉదయగిరి పల్లె పండుగ-3.0 బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.11,085 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్‌జీ శ్రామికుల వద్దకెళ్లి శ్రమదానం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్

2



ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపాలెంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.11,085 కోట్లతో గ్రామీణాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, తాము ప్రజలకు సేవకులమే తప్ప పెత్తందార్లం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నామని చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గం వరికుంటంపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రూ.11,085 కోట్ల విలువైన గ్రామీణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

## పల్లెల అభివృద్ధికి పల్లె పండుగ 3.0

- ఐటీ మంత్రి నారా లోకేష్ ట్వీట్

4

### మాది పేదలకు పట్టాభిషేకం...
## వాళ్లది విధ్వంసంతో రక్తాభిషేకం

- సంక్షేమానికి-సంక్షోభానికి వ్యత్యాసం చూడండి... మంచికి అండగా నిలవండి
- ప్రధాని మోదీ సహకారం... నా అనుభవం... పవన్ హుషారుతో రాష్ట్రాభివృద్ధి
- నాడు వందల కిలోమీటర్లు... నేడు వేల కిలోమీటర్లలో సీసీ రోడ్ల నిర్మాణం
- 2024 కంటే కూటమికి ఆదరణ పెరిగింది... స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే హవా
- ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

3



విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వర్క్‌షాప్‌నకు హాజరైన ఏపీ, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు.

## పాలనలో కొత్త ఒరవడి...
## నైపుణ్యాలే అభివృద్ధికి చోదకశక్తి

- టెక్నాలజీతో పాలనా విధానాలు మరింత సరళీకృతం
- పౌరసేవల్లో నాణ్యతే సామర్థ్యాల పెరుగుదలకు గీటురాయి
- మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ తొలి సదస్సులో సీఎం చంద్రబాబు
- ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి మొదటి స్థానం
- తదుపరి స్థానాల్లో కర్ణాటక, ఒడిశా
- సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్న రాష్ట్రాల అధికారులు

6

## కెపాసిటీ బిల్డింగ్‌లో దేశంలోనే నంబర్ వన్ ఏపీ

ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణం (కెపాసిటీ బిల్డింగ్)లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అత్యంత గర్వకారణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఐగాట్-మిషన్ కర్మయోగి ద్వారా ఆన్‌లైన్ కోర్సుల పూర్తిలో రాష్ట్రం 2 కోట్ల మైలురాయిని అధిగమించిందని, ఇది సమర్థవంతమైన, భవిష్యత్తుకు సిద్ధమైన పరిపాలనను నిర్మించాలన్న తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించిన అధికారులు, సిబ్బంది అందరికీ ముఖ్యమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన సదరన్ రీజినల్ కాన్ఫరెన్స్ పాలనా సంస్కరణల్లో కీలక మలుపుగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అభివృద్ధికి ఆటంకంగా మారిన కఠినమైన నిబంధనలను సరళీకృతం చేయడం ద్వారా, పాలనను ఆధునికీకరించడం ద్వారా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందని మంగళవారం ఎక్స్‌లో చేసిన పోస్టులో ఆయన పేర్కొన్నారు.





8

కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన సింగపూర్ హోంమంత్రి కె షణ్ముగంకు స్వాగతం పలికి.. గౌరవ మర్యాదలతో ఆయనను శ్రీవారి దర్శనానికి తోడ్కొని వెళ్తున్న విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్. ఇరువురు కలిసి శ్రీవారిని దర్శించుకుని.. రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



9

కొచ్చిలో నేడు జరగనున్న ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఏపీ విద్య, ఐటీ మంత్రి లోకేష్‌కు అపురూప సాదర స్వాగతం పలుకుతున్న స్థానిక తెలుగు ప్రజలు

# పెత్తందార్లం కాదు...
# ప్రజలకు సేవకులం

- ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదు... నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన
- దూసుకెళ్తున్న డబుల్ ఇంజిన్ పాలన... జెట్ స్పీడ్ వేగంతో అభివృద్ధి
- గ్రామాభివృద్ధిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేశారు
- ఉదయగిరి పల్లె పండుగ-3.0 బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.11,085 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్‌జీ శ్రామికుల వద్దకెళ్లి శ్రమదానం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మాధవ్



ఉదయగిరి (చైతన్య రథం): ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, తాము ప్రజలకు సేవకులమే తప్ప పెత్తందార్లం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రూ.11,085 కోట్ల విలువైన గ్రామీణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పల్లె పండుగ-3.0లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,700 కోట్లతో 6 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, రూ.7,550 కోట్లతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పాడి రైతుల కోసం రూ.300 కోట్లతో 22 వేల మినీ గోకులాలు నిర్మాణం, రూ.225 కోట్లతో 50 వేల ఎకరాల్లో ఉద్యాన తోటల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, రూ.110 కోట్లతో వెయ్యి కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పల్లె పండుగ ద్వారా నాందీ పలుకుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్ వేస్తున్నామని... రోడ్ల ఏర్పాటుతో రాకపోకలు సాఫీగా సాగుతాయని... ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రూ. 50 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని... పల్లెల్లోనూ కనివినీ రీతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. ప్రజల కళ్లకు కనబడేలా అభివృద్ధి చేస్తున్నామని... గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే అంశంపై దృష్టి పెట్టామన్నారు. గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లను నిర్మిస్తున్నామని... ప్రతి ఒక్కరికీ ఇల్లు.. ఇంటి స్థలం, విద్యుత్, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రకు గ్రామాలే నాందీ పలకాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని... పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు.. ఆర్థిక అసమానతలు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

### పల్లె వికాసంలో పవన్ చొరవ అభినందనీయం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఇప్పటికే మూడు పల్లె పండుగ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఉద్యమ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని, పల్లె వికాసంలో ఆయన తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అభినందించారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా పవన్ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం తెలిపారు. రెండున్నర దశాబ్దాల తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థలోని వివిధ హోదాల్లో ఉన్న 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేశామని చెప్పారు. లక్షకు పైగా పంటకుంటలు తవ్వించడంతో పాటు పశువుల కోసం నీటి తొట్టెలు నిర్మించామని వివరించారు. పవన్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం అభినందనీయమన్నారు. 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి తాను, పవన్ కళ్యాణ్ ప్రజల వద్దకు వచ్చి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నాడు హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రాన్ని నడిపిస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓటు వృథా కాలేదని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు. చెప్పిన విధంగానే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని, జెట్ స్పీడ్‌తో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనే ఎన్డీఏ ప్రభుత్వ మంత్రమని పేర్కొన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, సామాజిక పింఛన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. పేదలకు రూ.5కే అన్నం అందించే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిలిపివేసిందని, తాము తిరిగి అమలు చేస్తున్నామని చెప్పారు. మత్స్యకారులు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని, ఆమూల్ బ్రాండ్ స్థాయిలో స్వయం బ్రాండ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును తానే ప్రారంభించనని చెప్పారు. వెలిగొండ ఫేజ్-2 పనులను కూడా పూర్తి చేసి.. ఉదయగిరి నియోజకవర్గాన్ని.. మార్కాపురం జిల్లాను సస్య శ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమ చివరి భూములకు నీరందిస్తున్నామని, పోలవరం ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి ప్రాంతానికి నీటిని తీసుకెళ్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య, ఉద్యాన పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### మరింత సంక్షేమం... మరింత అభివృద్ధి

విశాఖలో 28 వేల మందికి పైగా కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించామని, విజయవాడలో మరో 24 వేల మందికి పట్టాలు అందించనున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో మూడు లక్షల ఇళ్లకు శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే పొట్టి శ్రీరాములు జలధార పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జల్ జీవన్ పనులను భారీ ఎత్తున ప్రారంభించబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించేలా వివిధ రంగాల్లో పరిశ్రమలను తీసుకొస్తూ ఏపీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. కృష్ణపట్నం-రామాయపట్నం పోర్టుల మధ్య దగదర్తి విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రైల్-రోడ్ కనెక్టివిటీని పెంచి నెల్లూరు-ప్రకాశం జిల్లాలను లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. బీపీసీఎల్ ప్లాంట్ ద్వారా రూ.లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయని, డిఫెన్స్ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతానికి వస్తున్నాయని చెప్పారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన నెల్లూరు, ఉదయగిరి ప్రాంతవాసులు తిరిగి ఇక్కడి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదని, అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత ప్రజలదని అన్నారు. తమ అభివృద్ధిని చూసి సహకరించాలని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదైతే.. ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజలదని సీఎం చెప్పారు.

### ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు...

పల్లె పండుగ-3.0 కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని కీలక ప్రకటనలు చేశారు. పెద్దిరెడ్డిపల్లె రిజర్వాయర్ కాల్వ పనులకు రూ.52 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 నిర్మాణానికి అవసరమైన రూ.85 కోట్లు అందిస్తామని తెలిపారు. డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌కు అవసరమైన క్లియరెన్సులు మంజూరు చేస్తామని, సీబీజీ ప్లాంట్‌కు నిరంతర విద్యుత్ సరఫరాకు సహకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. సోమశిల డ్యామ్ భద్రతకు అవసరమైన నిధులు సమకూరుస్తామని వెల్లడించారు. క్రాకటూరు డిస్ట్రిబ్యూటరీకి నిధులను సమకూర్చడంతోపాటు... వింజమూరు ప్రాంత పరిధిలో తాగు, సాగునీటి అవసరాల కోసం రాజవోలు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. కనిగిరి ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి.. బీటీ రోడ్ల పునర్నిర్మాణానికి వీబీజీ రామ్‌జీ గ్రాంట్ అందిస్తామని చెప్పారు. కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా ఓలేటివారిపాలెం, గుడూరు, లింగసముద్రం మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కనిగిరి-బల్లిపల్లె వద్ద ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం కాకొల్లువారిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ శ్రమదానం చేశారు. 'వీబీజీ రామ్‌జీ' శ్రామికుల వద్దకు వెళ్లి పొలాల మధ్య డొంక రోడ్డు పనులను ప్రారంభించారు. కాలినడకన పల్లెపండుగ అభివృద్ధి పనుల పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద 'వీబీజీ రామ్‌జీ' శ్రామికులతో కలసి సీఎం, డిప్యూటీ సీఎం, మాధవ్ గ్రూప్ ఫోటో దిగారు.

### ఆసక్తిగా ర్యాంప్ వాక్... ఆకట్టుకున్న ఏర్పాట్లు...

సీఎం, డిప్యూటీ సీఎంలు సభా వేదిక మీదకు రాగానే సభికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. తమ మెడలో వేసుకున్న కండువాలను గాల్లో ఊపుతూ సభికులు స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్ మీద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చూసి పలువురు మహిళలు ఆనందంతో డ్యాన్సులు చేశారు. ర్యాంప్ వాక్ చేసిన సీఎం, డిప్యూటీ సీఎంలను ఫొటోలు తీసేందుకు పలువురు సభికులు ప్రయత్నించారు. తమ కుర్చీల్లో నుంచి లేచి ఫోన్లలో ఫొటోలు తీసుకున్నారు. ఇక పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు చేశారు. మామిడి తోరణాలు, రంగవల్లులతో అతిథులకు, ప్రజలకు స్వాగత ఏర్పాట్లు చేశారు. సభ అనంతరం కాకొల్లువారిపాలెం గ్రామంలో పల్లె పండుగ-3.0లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పరిశీలించారు. గ్రామస్థులు వారికి పూలు జల్లి ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం, డిప్యూటీ సీఎం.. గ్రామస్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామ్ నారాయణ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# మాది పేదలకు పట్టాభిషేకం...

# వాళ్లది విధ్వంసంతో రక్తాభిషేకం

- సంక్షేమానికి-సంక్షోభానికి వ్యత్యాసం చూడండి... మంచికి అండగా నిలవండి
- ప్రధాని మోదీ సహకారం... నా అనుభవం... పవన్ హుషారుతో రాష్ట్రాభివృద్ధి
- నాడు వందల కిలోమీటర్లు... నేడు వేల కిలోమీటర్లలో సీసీ రోడ్ల నిర్మాణం
- 2024 కంటే కూటమికి ఆదరణ పెరిగింది... స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే హవా
- ఉదయగిరి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన



ఉదయగిరి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే.. మరోవైపు కొందరు విధ్వంసంతో రక్తాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైసీపీని పరోక్షంగా ఎద్దేవా చేశారు. నాటి విధ్వంసానికి, నేటి వికాసానికి.. నాటి సంక్షోభానికి, నేటి సంక్షేమానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలను నేరమయం చేసేవారెవరో, రాజకీయాలతో ప్రజల జీవితాలను మార్చేవారెవరో ప్రజలు గమనించాలన్నారు. అభివృద్ధికి అడ్డొస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, మంచికి మద్దతుగా నిలవాలని సీఎం చంద్రబాబు కోరారు. పల్లె పండుగ-3.0 కార్యక్రమం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటంపాడు మండలం, రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గత ప్రభుత్వ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండగట్టారు. ఓటమి చెందిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న విధ్వంసాన్ని... కుట్రలను సభికులకు వివరించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించడంతోపాటు... వాళ్ల కుట్రలను కూడా గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 2024 ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడి ప్రధాని నరేంద్ర మోదీ, తాను, పవన్ కళ్యాణ్ ప్రజల ముందుకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. ప్రజలు ఎన్నడూ ఇవ్వనంత మెజారిటీని 2024 ఎన్నికల్లో కూటమికి అందించారని, 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో చరిత్ర సృష్టించారని తెలిపారు. నాడు ప్రజలు అద్భుతమైన గెలుపును అందిస్తూ చేసిన విజయధ్వానాలు ఇప్పటికీ తమ చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయని అన్నారు. 2024 ఎన్నికల నాటి కంటే ఇప్పుడు ఎన్డీఏ హవా మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రధాని మోదీ అందిస్తున్న కేంద్ర సహకారంతో తన అనుభవం, పవన్ కళ్యాణ్ హుషారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## నాడు పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి...

గత ప్రభుత్వం చేసిన విధ్వంసంతో నాడు పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయని సీఎం విమర్శించారు. నాడు ఎక్కడ చూసినా గుంతలు, వీధి దీపాల కొరత, కనీసం బ్లీచింగ్ పౌడర్ వేసేందుకు కూడా నిధులు లేని పరిస్థితి ఉండేదన్నారు. ఆ దుస్థితి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్లెలను అభివృద్ధి బాట పట్టించారని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు మాత్రమే వేస్తే.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించి చరిత్ర సృష్టించిందని తెలిపారు. నాడు ఖర్చు చేసిన డబ్బులు ప్రజలకు కనిపించలేదని, నేడు కళ్లకు కనిపించేలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి సుమారు రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వారసత్వంగా స్వీకరించామని, ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఆపలేదని చంద్రబాబు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్‌హిట్ చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారం వల్ల రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లామని, వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని ప్రధాని మోదీ ఆదుకున్నారని చెప్పారు. గత పాలకులు దెబ్బతీసిన ఏపీ బ్రాండ్‌ను తిరిగి పునరుద్ధరించామని చంద్రబాబు అన్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమేసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. కొత్త పాలసీలు, సంస్కరణలు తీసుకొచ్చి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకెళు తున్నామని తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించం

వెలిగొండ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని చంద్రబాబు అన్నారు. రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే వెలిగొండ ప్రాజెక్టుకు రిబ్బన్ కట్ చేశారని విమర్శించారు.

వెలిగొండ ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఉదయగిరి నియోజకవర్గానికి నీళ్లు అందిస్తామని, మార్కాపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ప్రజల జీవితాలను మార్చే పాలనకు, రాజకీయాలను నేరమయం చేసే విధానాలకు మధ్య తేడాను గమనించాలని కోరారు. పేదరికం లేని గ్రామాలను తీర్చిదిద్దడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని... ఇక్కడుండేది నరేంద్ర మోదీ, సీబీఎన్, పవన్ కళ్యాణ్ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అభివృద్ధికి అడ్డొస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.








## పల్లెల అభివృద్ధికి పల్లె పండుగ 3.0

**- ఐటీ మంత్రి నారా లోకేష్ ట్వీట్**

అమరావతి (చైతన్య రథం): గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రూ.11,085 కోట్లతో పల్లె పండుగ-3.0 కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధిని లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టినట్టు లోకేష్ తెలిపారు. పల్లె పండుగ-3.0 ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు. పవన్ కల్యాణ్ ఆలోచన, కార్యాచరణతో పల్లెలు ప్రగతిపథంలో ముందుకు సాగుతాయని లోకేష్ పేర్కొన్నారు.



### ఉదయగిరి నుంచి విశాఖ వరకు..

# అభివృద్ధి జాతర అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వచ్చేవారం రాష్ట్రవ్యాప్తంగా పలు కీలక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధినుంచి గృహ పట్టాల పంపిణీ, పింఛన్ల పంపిణీ, తాగునీటి సరఫరా వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఉదయగిరిలో 'పల్లె పండుగ-3.0' కింద గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.11 వేల కోట్ల నిధుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని సీఎం తెలిపారు. విజయవాడలో 25 వేలమందికి గృహ పట్టాల పంపిణీ, రేపల్లెలో లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు చెప్పారు. మదనపల్లెలో రాయలసీమ హబ్ అభివృద్ధిపై సమావేశం, పాన్ ఐఐటీ అభివృద్ధి సదస్సు నిర్వహించనున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. తెనాలిలో 3 లక్షల గ్రామీణ గృహాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా 'జల్ జీవన్ మిషన్'పై దృష్టి సారించనున్నట్లు చెప్పారు.

ఉదయగిరి నుంచి విశాఖ వరకు రాష్ట్ర అభివృద్ధి పటం విస్తరిస్తోందని సీఎం పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు.. అన్నింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలను కలుసుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, ఈ అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జెన్ జెడ్ డెవలప్‌మెంట్ అంటే కేవలం పెద్ద భవనాలు కాదని, జాబ్స్ కావాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. అవకాశాలు అందించాలి. ప్రతి కుటుంబానికీ డిగ్నిటీ కావాలి. ఆ దిశగా ప్రభుత్వం ఫైళ్లలో కాదు... ఫీల్డ్‌లో కనిపించే పనులతో ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.












నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపల్లెలో 'పల్లెపండుగ 3.'0 కార్యక్రమం ఏర్పాట్లు

చైతన్యరథం



ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపాలెంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రూ.11,085 కోట్లతో గ్రామీణాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం, డిప్యూటీ సీఎం ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.















ఉదయగిరిలో సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు



ఉదయగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, కూటమి నాయకులు.









చైతన్యరథం

# పాలనలో కొత్త ఒరవడి...
# నైపుణ్యాలే అభివృద్ధికి చోదకశక్తి

- టెక్నాలజీతో పాలనా విధానాలు మరింత సరళీకృతం
- పౌరసేవల్లో నాణ్యతే సామర్థ్యాల పెరుగుదలకు గీటురాయి
- మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ తొలి సదస్సులో సీఎం చంద్రబాబు
- ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి మొదటి స్థానం
- తదుపరి స్థానాల్లో కర్ణాటక, ఒడిశా
- సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్న రాష్ట్రాల అధికారులు



విజయవాడ (చైతన్య రథం): దేశాభివృద్ధిలో వచ్చే 20 ఏళ్లు అత్యంత కీలకమని, ఈ కాలంలో ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ పాలనా విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల నైపుణ్యాలు కూడా నిరంతరం మెరుగుపడాలని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు పాత విధానాలు, అనవసర నిబంధనలను సరళీకరించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధన శృంఖల-2026 మిషన్ కర్మయోగి ప్రాంతీయ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు, శిక్షణ సంస్థల ప్రతినిధులు ఈ రెండు రోజుల సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాల పెంపు, పరిపాలనా నైపుణ్యాల మెరుగుదల, ప్రభుత్వ శిక్షణ సంస్థల సామర్థ్య నిర్మాణంపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు కేవలం ఉద్యోగులకు కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా ఉండకూడదని సీఎం అన్నారు. సవాళ్లను పరిష్కరించడంలో ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే సంస్థలుగా అవి మారాలని సూచించారు. ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఆ శిక్షణ వల్ల పాలనలో ఎలాంటి మార్పు వచ్చిందో, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి మెరుగుదల కనిపించిందో కూడా కొలవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్సులు పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందడం మాత్రమే కెపాసిటీ బిల్డింగ్ కాదని.. నేర్చుకున్న అంశాలను ఉద్యోగులు తమ విధుల్లో ఎంతవరకు అమలు చేస్తున్నారు. ప్రజలకు అందే సేవల నాణ్యత ఎంత మెరుగుపడుతోందన్న అంశమే ప్రామాణికత అని సీఎం స్పష్టం చేశారు.

### కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి మొదటి స్థానం

ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మొదటి స్థానాన్ని సాధించింది. ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ అలపర్తి అందుకున్నారు. రెండో స్థానంలో నిలిచిన కర్ణాటక, మూడో స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాలకు కూడా సీఎం అవార్డులు అందజేశారు. మిషన్ కర్మయోగి కింద ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 7.89 లక్షల మంది ఉద్యోగులు ఐగాట్‌లో నమోదు అయ్యారని సీఎం తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా కోర్సులు పూర్తిచేసి దేశంలోని రాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

రెండు కోట్ల సర్టిఫికెట్ల కంటే నేర్చుకున్న అంశాలే కీలకమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందే సేవల్లో మార్పుగా ఈ అంశాలు కనిపించాలని సీఎం అన్నారు. శిక్షణతో ఓ రెవెన్యూ అధికారి పౌరుడి సమస్యను వేగంగా పరిష్కరించటం, ఉపాధ్యాయుడు తరగతి గదిలో మెరుగైన బోధన అందించటం.. పోలీసు అధికారి మరింత మానవీయంగా స్పందించటం ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. పూర్తి చేసుకున్న శిక్షణతో పౌరులకు నాణ్యమైన సేవలు అందుతున్న తీరుకు కొలమానంగా ఉండాలని సూచించారు.

### టెక్నాలజీ మారింది.. పాలనా విధానాలు మారాలి

భారత్‌లో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్నా, కొన్ని చోట్ల పాత నిబంధనలు, విధానాలు కొనసాగుతున్నాయని సీఎం అన్నారు. కంప్యూటర్లు వచ్చినా అనవసరమైన పేపర్‌వర్క్ కొనసాగడం, దరఖాస్తులను డిజిటల్ చేసినా అనేక అనుమతులు అవసరం కావడం, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా పౌరులను కార్యాలయాలకు రప్పించడం వంటి విధానాలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పాత విధానాన్ని డిజిటలైజ్ చేయడం మాత్రమే ఆధునిక పాలన కాదని... మొత్తం ప్రక్రియను మార్పు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రగతిని నిరోధించే అనవసర నిబంధనలను సరళీకరించాల్సిన అవసరం ఉందన్నారు. జన్ విశ్వాస్ వంటి సంస్కరణలు ఈ దిశలో కీలకమని చెప్పారు. ప్రస్తుతం ఐటీ విప్లవం తర్వాత ఏఐ కాలం ప్రారంభమైందని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు కూడా మారాల్సిందేనని సీఎం అన్నారు. ఏఐను కేవలం సాంకేతిక సాధనంగా కాకుండా పాలనలో నిర్ణయాలు, సమస్యల గుర్తింపు, ఉద్యోగుల నైపుణ్యాల అంచనా, శిక్షణ అవసరాల గుర్తింపులో వినియోగించుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా పాలనా వ్యవహారాలు, పౌరసేవల నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. డేటా ఆధారిత వ్యవస్థలు, ఈ-ఫైలింగ్ ద్వారా నిర్ణయాలు వేగంగా తీసుకుంటున్నామని, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయి అధికారులకు అవసరమైన సూచనలు ఇస్తున్నామని వివరించారు. ఏపీ ఏఐ స్టాక్, మన మిత్ర, వాట్సాప్ గవర్నెన్స్ వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను పాలనలో వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### మానవీయత ద్వారానే పాలనకు విలువ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాలనా వ్యవహారాలను గణనీయంగా మార్చగలదని సీఎం అన్నారు. ఉద్యోగుల సామర్థ్య లోపాలను గుర్తించడం, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా శిక్షణా కోర్సులను సూచించడం, పరిపాలనా నిర్ణయాలను మెరుగుపరచడంలో ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యంత్రాంగం ప్రభుత్వ పాలనలో కీలకమని సీఎం అన్నారు. వరదలు, తుపాన్ల లాంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ఉద్యోగులే ముందు ఉంటారని గుర్తుచేశారు. పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలు, విపత్తుల సమయంలో కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజా సేవలో నిమగ్నం అవుతున్న ఉద్యోగుల సేవలను ఎప్పటికీ విస్మరించలేమని సీఎం వ్యాఖ్యానించారు. మీ ముందున్న ప్రతి ఫైలు వెనుక ఒక మనిషి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు ఉంటుంది. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉద్యోగులకు లభించడం గొప్ప బాధ్యత అని సీఎం అన్నారు. ఉద్యోగులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంచుకునేలా ఆన్‌లైన్ శిక్షణను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూస్తూ గడిపే సమయాన్ని కెపాసిటీ బిల్డింగ్ కోసం వెచ్చిస్తే వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకోవచ్చని అన్నారు. ఐగాట్-మిషన్ కర్మయోగి ద్వారా ఉద్యోగులు ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులు, ఉద్యోగులు నిరంతర శిక్షణ పొందినప్పుడే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని చెప్పారు.

### శాఖల మధ్య సమాచార మార్పిడి కీలకం

ప్రభుత్వ శాఖల మధ్య నిరంతరాయంగా సమాచార పంపిణీ జరగాలని సీఎం అన్నారు. సమాచార వ్యవస్థలు పరస్పరం అనుసంధానమై ఉంటే సమస్యలను సంక్షోభంగా మారక ముందే గుర్తించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. సాంకేతికత, విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల సామర్థ్యాలను సమన్వయం చేసినప్పుడే వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవచ్చని చెప్పారు. 1978లో సంస్కరణలు ప్రారంభించిన చైనా కొన్ని దశాబ్దాల్లోనే తన సామర్థ్యాలను భారీగా పెంచుకుని ఆర్థికంగా ఉన్నతస్థాయికి చేరిందని సీఎం పేర్కొన్నారు. భారత్‌లోనూ అపారమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా భారతీయులు తమ నైపుణ్యాలను నిరూపించుకున్నారని అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత భారతీయుల ఆకాంక్షలు మారాయని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు కూడా మారాలని సూచించారు. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని, ఆ సామర్థ్యాలను దేశాభివృద్ధికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేసి ఉద్యోగులను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని గుర్తించిన 61 శిక్షణ సంస్థలను ఉన్నతి కింద ఐగాట్‌లో అనుసంధానించామని తెలిపారు. అమరావతిలో గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఏర్పాటు దిశగా కూడా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఏపీకి కెపాసిటీ బిల్డింగ్ పాలసీ

ఆంధ్రప్రదేశ్ కెపాసిటీ బిల్డింగ్ పాలసీని ప్రవేశపెట్టి, రాష్ట్రంలోని 38 శాఖలకు కెపాసిటీ బిల్డింగ్ ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల సామర్థ్యాలు, నిరంతర అభ్యసనకు కెరీర్ అభివృద్ధిలో తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ప్రతి ఉద్యోగికి ఎదిగే అవకాశం, ప్రతి సంస్థకు మెరుగుపడే అవకాశం, ప్రతి పౌరుడికి దాని ప్రయోజనం అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వం నియంత్రించే వ్యవస్థగా కాకుండా ప్రజలను సాధికారత వైపు నడిపే వ్యవస్థగా మారాలని సీఎం అన్నారు. ప్రజలకు జ్ఞానం, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, అవకాశాలను అందించి వారు తమ భవిష్యత్తును తామే నిర్మించుకునేలా చేయడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి దిశగా ప్రభుత్వ యంత్రాంగం సమాయత్తం కావాలని, పీ4 వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే అవకాశం ఉందన్నారు. మిషన్ కర్మయోగి ద్వారా ఉద్యోగులు కేవలం కోర్సులు పూర్తి చేయడం కాకుండా, నేర్చుకున్నదాన్ని విధుల్లో అమలు చేయాలని సీఎం సూచించారు. లెర్నింగ్ వర్క్‌ఫోర్స్ నుంచి లెర్నింగ్ నేషన్‌గా భారత్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు. 2047 వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు ప్రతీ పౌరుడి జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వ యంత్రాంగాలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చైర్ పర్సన్ రాధా చౌహాన్, సభ్యురాలు ఆల్కా, ఆ సంస్థ కార్యదర్శి జగదీప్ గుప్తా, ఏపీ ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ కాటమనేని భాస్కర్ తదితరులు హాజరయ్యారు.









చైతన్యరథం



విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వర్క్‌షాప్‌నకు ఏపీతోపాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల కెపాసిటి బిల్డింగ్‌లో అత్యుత్తమ రాష్ట్రంగా ఏపీ మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావుకు అవార్డును అందజేశారు. రెండోస్థానంలో నిలిచిన కర్ణాటక, మూడోస్థానంలో ఒడిశా రాష్ట్రాలకు కూడా సీఎం చంద్రబాబు అవార్డులు అందించారు.












# తిరుమలలో మంత్రి నారా లోకేష్

## సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న మంత్రి



తిరుమల (చైతన్య రథం): విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ మంగళవారం ఉదయం సింగపూర్ హోంమంత్రి కె షణ్ముగంతో కలిసి కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు సోమవారం రాత్రి తిరుమల చేరుకున్న సింగపూర్ హోంమంత్రి కె షణ్ముగంకు మంత్రి లోకేష్ స్వాగతం పలికారు. అనంతరం ఈ ఉదయం గౌరవ మర్యాదలతో షణ్ముగంను శ్రీవారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, ఆలయ అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. ఇరువురు కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు సోమవారం రాత్రి తిరుపతి ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు.













# ఏపీ విద్యా వ్యవస్థలో సంస్కరణలు భేష్

## మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసించిన సింగపూర్ హోంమంత్రి - ఏపీ విద్యా వ్యవస్థ బలోపేతానికి సింగపూర్ సహకరిస్తుందని హామీ



తిరుమల (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో చోటుచేసుకుంటున్న సమూల మార్పులపై సింగపూర్ హోం, చట్టసభల మంత్రి కే.షణ్ముగం ప్రశంసలు కురిపించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును, ముఖ్యంగా విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను అభినందించిన ఆయన, సింగపూర్ అవలంబిస్తున్న అత్యుత్తమ విధానాలను ఏపీలో అమలు చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం ఉభయ నేతలు రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, సామాజిక భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మాదకద్రవ్యాల నివారణ, విద్యావ్యవస్థ బలోపేతం వంటి కీలక అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సింగపూర్ దేశాల నడుమ సమగ్ర ఆలోచనల మార్పిడి జరిగింది. ఈ సందర్భంగా ఏపీలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, విద్యాశాఖలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను మంత్రి లోకేష్, సింగపూర్ హోంమంత్రికి వివరించారు.

### డ్రాపౌట్ల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి

బడి మానేసే (స్కూల్ డ్రాపౌట్) పిల్లలే భవిష్యత్తులో మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడటం, అనేక సామాజిక సమస్యలకు దారితీయడం జరుగుతుందని షణ్ముగం పేర్కొన్నారు. ఏపీలో పాఠశాలల్లో డ్రాపౌట్ రేటు తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందిస్తూనే, డ్రాపౌట్లు సున్నా శాతానికి చేరేలా మరిన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ఏపీ విద్యా వ్యవస్థకు సింగపూర్ సహకారం

రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపేలా చేపట్టిన చర్యలను మంత్రి లోకేష్ వివరించారు. దీనిపై స్పందించిన సింగపూర్ హోంమంత్రి, ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### డ్రగ్స్ నియంత్రణకు సింగపూర్ మోడల్

సమాజానికి విపత్తుగా మారిన మాదకద్రవ్యాల నిర్మూలనకు అత్యంత కఠినమైన శిక్షలు, చట్టాలు ఉండాలని సింగపూర్ హోం మంత్రి షణ్ముగం అభిప్రాయపడ్డారు. సింగపూర్‌లో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో అవలంబించిన విధానాలను వివరించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం సింగపూర్ మోడల్ అనుసరించాలని, తాము సహకరిస్తామని హోం మంత్రి తెలిపారు.

### ఏపీ ఐటీఐలకు సింగపూర్ ఐటిఈతో అనుసంధానం

సాంకేతిక విద్యను ఆధునిక కాల అవసరాలకు అనుగుణంగా మార్చడంలో సింగపూర్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్' సాధించిన విజయాలను షణ్ముగం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీఐలను సింగపూర్ ఐటీఈతో అనుసంధానించడం ద్వారా యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి.



# కొచ్చిలో తెలుగు పరిమళం

## విద్య, ఐటీ మంత్రి లోకేష్‌కు తెలుగు ప్రజల స్వాగతం

కొచ్చి (చైతన్య రథం): కేరళం రాష్ట్రం కొచ్చిలో తెలుగువారి ఆప్యాయత, అభిమానం వెల్లివిరిసాయి. రేపు కొచ్చిలో జరగనున్న ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు స్థానిక తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అందరినీ ఆత్మీయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. ఏ ప్రాంతం నుంచి, ఎప్పుడు, ఇక్కడకు వచ్చారు? ఇక్కడ ఏం చేస్తుంటారు? అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.























చైతన్యరథం

# వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనే

- శవ రాజకీయాలు వైసీపీ నైజం
- పదవి కోసం సొంతవాళ్లని కూడా బలిచ్చే దుర్మార్గుడు జగన్
- బాబాయ్, తల్లి, చెల్లి ఎవరైనా అతడికి ఒకటే
- 'గొడ్డలి డైవర్షన్ పార్టీ'గా పేరు మార్చుకోవాలి
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): మాజీ ఎంపీ వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనే అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'ఉల్టా చోర్ కొత్వాల్ కో దాంటే' అన్న చందంగా తప్పులు తాము చేస్తూ ఇతరులపై ఎదురుదాడికి దిగడం గొడ్డలి పార్టీ నాయకులకు నిత్యకృత్యంగా మారిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ సంస్కృతిని పెంచి పోషించిందే గత వైసీపీ ప్రభుత్వమని మండిపడ్డారు. గురువుల మీదకు రౌడీషీటర్లను, సంఘ విద్రోహ శక్తులను పంపి దాడులు చేయించడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి పైశాచిక చర్యలను సమాజం ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. అనారోగ్యంతో ఉన్న కాకుమాను రాజశేఖర్‌ను బలవంతంగా ధర్నాకు పిలిపించి, సరైన సమయంలో చికిత్స అందించకుండా ప్రాణాలు కోల్పోయేలా చేసి, ఇప్పుడు ఆయన మరణంపై కూడా శవ రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### అధికారమే జగన్‌కు పరమావధి

సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి గొడ్డలిపోటుకు గురై రక్తపు మడుగులో పడి ఉంటే, ఆనాడు రక్తపు మరకలను కడిగేసి గుండెపోటుగా చిత్రీకరించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది కాదా అని మంత్రి నిలదీశారు. అప్పట్లో గుండెపోటు నాటకం ఆడి చంద్రబాబు నాయుడుపై నెపం నెట్టాలని చూసినట్లే, నేడు కూడా ప్రతి అంశంలోనూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోతుంటే ఐదేళ్ల పాటు ఆ కుటుంబాలు తీవ్ర భయాందోళనలతో గడిపాయన్నారు. 2019కి ముందు సీబీఐ విచారణ కావాలని కోరిన జగన్, తీరా దర్యాప్తు ముమ్మరమై కర్నూలు ఆసుపత్రి వద్దకు సీబీఐ అధికారులు వచ్చినప్పుడు బాంబులు వేస్తామని బెదిరించి,అధికారులపైనే అక్రమ కేసులు బనాయించి తరిమికొట్టిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. జగన్‌కు సొంత బాబాయ్, కన్నతల్లి, తోడబుట్టిన చెల్లి ఎవరైనా సరే కేవలం అధికారంకోసం వాడుకోవటమే తెలుసని, దోచుకున్న డబ్బు దాచుకోవడమే పరమావధిగా జగన్ జీవితం మారిందని విమర్శించారు.

### కదులుతున్న తాడేపల్లి ప్యాలెస్ పునాదులు

వివేకా హత్య కేసు దర్యాప్తును ఈడీ, సీబీఐ ముమ్మరం చేయడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. గతంలో అప్రూవర్‌గామారిన దస్తగిరి చెప్పిన నిజాలు, తాజాగా సునీల్ యాదవ్ వెల్లడించిన వాస్తవాలు, రూ.40కోట్ల సుపారీ లావాదేవీలన్నీ నేరుగా తాడేపల్లి ప్యాలెస్ వైపే వేలెత్తి చూపిస్తున్నాయని తెలిపారు. అంతిమంగా ఈ హత్య వల్ల లబ్ధి పొందింది ఎవరు, హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనే నిజాలు ఒక్కొక్కటిగా నిగ్గుతేలుతున్నాయన్నారు. ఈడీ విచారణతో జగన్మోహన్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యుల పాత్రపై ఆధారాలు బయటకు వస్తున్నందునే ప్రజల దృష్టిని మళ్లించేందుకు డీఎస్పీపై, ఇతర అంశాలపై ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

### సచివాలయ ఉద్యోగులపైనా డ్రామాలు

స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలపై కూడా వైసీపీ విషం కక్కుతోందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు సచివాలయ ఉద్యోగులకు సరైన జాబ్ ప్రొఫైల్, వేతనాలు, ఇంక్రిమెంట్లు, సర్వీస్ నిబంధనలు లేకుండా గందరగోళం గా జీవోలు జారీ చేసింది జగన్మోహన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ఉద్యోగులందరికీ పారదర్శకతతో కూడిన బంగారు భవిష్యత్తును అందించేందుకు, ఇతర శాఖల్లో సర్దుబాటు చేసి పదోన్నతులు కల్పించేందుకు చిత్తశుద్ధితో కసరత్తు చేస్తోందన్నారు. హాలీవుడ్, బాలీవుడ్ సినిమాలను తలదన్నేలా ట్విస్టులిస్తున్న వైసీపీకి 'గొడ్డలి డైవర్షన్ పార్టీ' అని పేరు మార్చుకోవాలని ఎద్దేవా చేసిన మంత్రి, ఇప్పటికైనా జగన్ మీడియా ముందుకు వచ్చి వివేకా హత్యపై వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

## వెలిగొండతో ఉదయగిరి బత్తాయి రైతులకు కొత్త భరోసా



- హార్టీకల్చర్ హబ్‌తో లక్షలాది మంది రైతులకు ప్రయోజనం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఉదయగిరి (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్ట్‌తో ఉదయగిరి ప్రాంత రూపురేఖలు మారిపోతాయిని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం 'పల్లె పండుగ 3.0' కార్యక్రమ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి రామానాయుడు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ'పల్లె పండుగ 3.0'లో లక్షలాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులను సైతం అధిగమిస్తూ, కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు తరలించి ప్రస్తుతం 7 టీఎంసీల నీటిని నిల్వచేయగలిగామని మంత్రి తెలిపారు. నల్లమల సాగర్ నుంచి ఈస్టర్న్ మెయిన్‌కెనాల్ ద్వారా ఉదయగిరి ప్రాంతానికి నీరు అందడం వల్ల బత్తాయి తోటలకు సాగునీటిప్రయోజనంతోపాటు భూగర్భ జలాల వృద్ధికికూడా ఎంతోమేలు జరుగుతుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడులు తగ్గి పోయిన ఉదయగిరి బత్తాయి తోటలకు వెలిగొండ ప్రాజెక్టు కల్పతరువుగా మారు తోందని రైతులు భావిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రూ. 20వేల కోట్లతో హార్టీ కల్చర్ హబ్‌ను అభివృద్ధిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని, ఇందులో రాయలసీమ జిల్లాలతోపాటు వెనుక బడిన వెలుగొండ ఆధారితజిల్లాలకు కూడాచోటు కల్పించారని తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ద్వారా నల్ల మల సాగర్‌కు నీటిని తీసుకువచ్చా మని, ఫేజ్-2లో ఈస్టర్న్ మెయిన్ కెనాల్, తీగ లేరు, గొట్టిపడియ కెనాల్స్ వ్యవస్థలను హార్టీకల్చర్ హబ్‌లో భాగంగా అభివృద్ధి చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారని మంత్రి వివరించారు. హార్టీకల్చర్ హబ్ ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా, 19.7 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి, ఆర్థిక అవ కాశాలు లభిస్తాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తితో ఉదయగిరి ప్రాంతంలో సాగునీరు, భూగర్భ జలాలు, ఉద్యాన పంటలు, రైతుల ఆదాయంలో గణనీయ మైన మార్పులు వస్తాయని మంత్రి పేర్కొన్నారు.

### ఎక్స్‌లో మొదటి స్థానంలో
## 'పల్లె పండుగ'

పల్లెపండుగ- హ్యాష్‌టాగ్ ఎక్స్‌లో మొదటి స్థానంలో ట్రెండ్ అయింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కాకొల్లువారిపాలెంలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్లె పండుగ 3.0 కింద రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

### పేర్ని నాని బురద నోటితో
## వైసీపీ భూస్థాపితం

- మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): వైసీపీ నాయకుడు పేర్ని నాని నోటి దురుసుతనమే ఆ పార్టీకి పెద్ద శాపమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పేర్ని నాని మాట్లాడుతున్న మాటలకు 2029లో వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. మచిలీపట్నంలో కూటమి పార్టీల విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కొడాలి నాని, వల్లభనేని వంశీ మాటలకు 2024లో కృష్ణా జిల్లాలో వైసీపీ తుడుచుకుపెట్టుకు పోయిందన్నారు. ఇప్పుడు పేర్ని నాని మాట్లాడుతున్న మాటలకు 2029లో వైసీపీ భూస్థాపితం అవ్వడమే కాదు బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. ప్రజల్లో వైసీపీ నేతలు విశ్వాసం కోల్పోయారని ధ్వజమెత్తారు. పేర్ని నాని లాంటి వైసీపీ నేతలు రోడ్లపై అంబోతులు మాదిరి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేర్ని నాని, అతని కుమారుడు కిట్టునుద్దేశించి మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. వయసు, స్థాయి మరచి చంద్రబాబు, లోకేష్‌ల గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వయసుని చూడ కుండా చంద్రబాబును విమర్శించిన వాళ్ల ఏమైపోయారో చూశాం. చంద్రబాబు, లోకేష్‌ల గురించి మాట్లాడటానికి వైసీపీ నేతలకు ఏం అర్హత ఉంది. ఐదేళ్లు ఏమీ చేయని జగన్ ను ముద్ద పప్పు అనాలా..శుద్ధ పప్పు అనాలా? రాజకీయాలకే పనికి రాని మీలాంటి వ్యక్తులు బందరులో ఉండటం దురదృష్టం. ఐదేళ్ల పాలనలో కక్ష సాధింపులు, దాడులు, అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతుల్ని చేశారని ధ్వజమెత్తారు. కూటమి చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గణనీయమైన మెజార్టీతో గెలిపించుకుంటామని మంత్రి రవీంద్రధీమావ్యక్తం చేశారు.



# ఆకాంక్ష జిల్లాల్లో కడప దేశంలోనే టాప్

- అధికారులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత అభినందనలు
- మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు
- పెండింగ్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం
- జిల్లా సమీక్షా సమావేశంలో ప్రగతిని వివరించిన కలెక్టర్



కడప (చైతన్యరథం): ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో వైఎస్ఆర్ కడపజిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి నిదర్శన మని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత అభినందించారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలు లో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో మంత్రి సవిత అధ్యక్షతన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో జరుగు తున్న పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులను శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాలు, పట్టణ, గ్రామీణ ప్రజల కు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సమావేశంలో జిల్లా ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం అజెండాలోని అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు.

### ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో అగ్రస్థానం..

ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ వివరించారు. మార్చి 2026లో 80.06 కాంపోజిట్ స్కోర్ సాధించి అత్యధిక స్కోర్ నమోదైనట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తున్నట్లు వివరించారు.

### స్మార్ట్ కిచెన్‌కు జాతీయ గుర్తింపు...

పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన, పోషకాహారాన్ని అందించేందుకు అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ కార్యక్రమం జిల్లాలో విస్తరిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 38 స్మార్ట్ కిచెన్లు పనిచేస్తుండగా, మొత్తం 36 స్మార్ట్ కిచెన్లు అక్టోబర్ 1 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రోజుకు 73,698 మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని, ఇప్పటివరకు 38.29 లక్షలకు పైగా భోజనాలు అందించినట్లు తెలిపారు.

### వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక కార్యాచరణ

ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాల వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబరు 28 నాటికి సాధారణ వర్షపాతం 395.4 మి.మీ.కు గాను 216.9 మి.మీ. మాత్రమే నమోదై 45.1 శాతం లోటు ఉన్నట్లు వివరించారు. జిల్లాలోని 40 మండలాల్లో 8 మండలాల్లో అత్యల్ప వర్షపాతం, 31 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. కలసపాడు మండలంలో 84.2 శాతం, రాజంపేటలో 69.1 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు వివరించారు.

వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం తగ్గడం, భూగర్భజలాల మట్టం పడిపోవడం, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం వంటి అంశాల ఆధారంగా 37 మండలాలు నిర్దేశిత కరువు ప్రమాణాలను అందుకున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటిలో 19 మండలాలు తీవ్ర, 18 మండలాలు మోస్తరు కరువు కేటగిరీల్లో ఉన్నట్లు వివరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నందలూరు, వొంటిమిట్ట, సిద్దవటం మండలాలను కూడా చేర్చాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం 40 మండలాలను ఖరీఫ్-2026 కరువు ప్రభావిత మండలాలుగా పరిగణించాలని ప్రతిపాదన సమర్పించినట్లు వెల్లడించారు.

### జలాశయాలు, భూగర్భజలాలపై నిరంతర పర్యవేక్షణ

జిల్లాలోని ప్రధాన జలాశయాల్లో 82.214 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను 38.216 టీఎంసీల నీరు, అంటే 46.48 శాతం నిల్వ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ నీటి విడుదలను సమన్వయంతో చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

సెప్టెంబరు 28 నాటికి జిల్లాలో సగటు భూగర్భజల మట్టం 12.91 మీటర్లుగా నమోదైందని తెలిపారు. వేంపల్లిలో 48 మీటర్లు, పోరుమామిళ్లలో 28 మీటర్లు, పులివెందులలో 26.4మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నట్లు వివరించారు. భూగర్భజలాలపై ఒత్తిడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### ప్రత్యామ్నాయ పంటలు.. విత్తనాల పంపిణీ

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్‌లో మిగిలిన 13,114 హెక్టార్లలో ముందస్తు రబీ శనగ సాగుకు చర్యలు చేపడుతున్నామని, అదనంగా 10,663 క్వింటాళ్ల విత్తనాలను 35 శాతం రాయితీతో కేటాయించినట్లు వివరించారు. రైతులు పంట బీమా పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

సెప్టెంబరు 28 నాటికి సాధారణ సాగు విస్తీర్ణం 76,496 హెక్టార్లకు గాను 48,431 హెక్టార్లలో సాగు జరిగిందని తెలిపారు. ఇందులో వరి 23,636 హెక్టార్లు, వేరుశనగ 4,004 హెక్టార్లు, మినుములు 3,676 హెక్టార్లు, పత్తి 10,041 హెక్టార్లలో సాగైనట్లు వివరించారు.

### తాగునీరు, పశువుల రక్షణకు ముందస్తు చర్యలు..

తాగునీటి వనరుల పరిరక్షణ, చెరువులు, కాలువల పునరుద్ధరణ, భూగర్భజలాల పునరుద్ధరణ పనులు, నీటి సంరక్షణకు ఉపాధిహామీ పనులను ప్రాధాన్యంతో చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పశు వులకు అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైతే పశుగ్రాస కేంద్రాలు, పశువుల శిబిరాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

వర్షపాతం, జలాశయాల నీటి నిల్వలు, సాగు పురోగతి తదితర వివరాలతో రోజువారీ పరిస్థితి నివేదికను రూపొందించి జిల్లా యంత్రాంగానికి అందించాలని అధికారులను ఆదేశించారు.

### పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి

మైదుకూరు కస్టమ్ హైరింగ్ కేంద్రాలపై విజిలెన్స్ విచారణకు సిఫారసు చేసినట్లు అధికారులు తెలిపారు. మైదుకూరు మార్కెట్ కమిటీ కార్యదర్శిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దిరసవంచ గ్రామంలో నిర్మాణ పనులకు సంబంధించిన నిధుల దుర్వినియోగ ఆరోపణలపై విచారణ, బాధ్యులపై చర్యలు, నిధుల రికవరీకి చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

### స్టార్టప్‌లు, పెట్టుబడులకు ప్రోత్సాహం

యువతలో పారిశ్రామిక ఆలోచనలు, కొత్త వ్యాపారాలను ప్రోత్సహించేందుకు 'స్టార్టప్ కడప' ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెట్టుబడిదారులకు ఒకే చోట అవసరమైన సేవలు అందించేందుకు 'ఇన్వెస్ట్ కడప' ద్వారా భూమి, అనుమతులు, ప్రాజెక్టు పురోగతి తదితర అంశాల్లో సహకారం అందిస్తున్నట్లు వివరించారు.

### గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు

మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి పాల్గొననున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యానవన క్లస్టర్ల భాగస్వామ్యం, రైతుల తరలింపు, రవాణా, భద్రతకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 30 ఉద్యానవన క్లస్టర్ల నుంచి సుమారు 3,000 మంది రైతులు కార్యక్రమానికి హాజరుకా నున్న నేపథ్యంలో ప్రతి క్లస్టర్ నుంచి రెండు బస్సుల చొప్పున ఏర్పాటు చేయాలని రవాణా అధికారులకు సూచించినట్లు తెలిపారు. రైతులను సురక్షితంగా కార్యక్రమ ప్రాంగణానికి తీసుకెళ్లడంతో పాటు తిరిగి స్వస్థలాలకు చేర్చే వరకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యతతో ప్రణాళికలు చేపట్టామన్నారు.

### శాఖల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు

జిల్లా సమగ్ర అభివృద్ధికి క్షేత్రస్థాయి పర్యవేక్షణ, శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ సమస్యల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాం గం పనిచేస్తోందని కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగు నీరు, వ్యవసాయం, పశువుల రక్షణకు ముందస్తు చర్యలు చేపడుతూనే దీర్ఘకాలిక నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.

సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు కడప ఎమ్మెల్యే ఆర్.ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బి.రాం గోపాల్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్, రాష్ట్ర షేక్స్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పి.రమేష్ నాయుడు తదితర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులతోపాటు.. జేసీ డా.నిధిమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఎఫ్ఓ గరుడ్ సంకేత్ సునీల్, డీఆర్వో మల్లి కార్జునుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# 1వ తేదీ ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ

- 61.80 లక్షల మందికి రూ.2692.34 కోట్లు విడుదల
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ఎన్టీఆర్ భరోసా పింఛనుదారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. గతంలో ప్రకటించినట్లుగా సవరించిన వేళలతో సంబంధం లేకుండా, ఎప్పటిలాగే అక్టోబర్ 1వ తేదీ ఉదయం 6:30 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు తమ సమ్మెను విరమించడంతో బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో ముందస్తు ప్రణాళిక ప్రకారమే పింఛన్ల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీనే స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు సిబ్బంది బ్యాంకుల నుంచి 100% పింఛను నగదును విత్‌డ్రా చేసుకుని.. అక్టోబర్ 1వ తేదీ ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ల నగదు అందజేస్తారని తెలిపారు. అక్టోబర్ నెలకు గాను ప్రభుత్వం ఇప్పటికే రూ.2,692.34 కోట్లను విడుదల చేసిందని.. ఇందులో రూ.2,692.28 కోట్లను పంచాయతీ / వార్డుల ఖాతాలకు జమ చేయగా, విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలోని ఎన్ఎస్ఏపీ పింఛనుదారుల ఖాతాలకు మాత్రం రూ.6 లక్షలను డీబీటీ ద్వారా జమ చేస్తారని మంత్రి పేర్కొన్నారు. ఈ నెల 30 నాటికి అవసరమైన నగదు సిద్ధంగా ఉండేలా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని 61.80 లక్షల మంది పింఛనుదారులకు ప్రతి నెలా 1వ తేదీనే సకాలంలో పింఛన్లు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.



చైతన్యరథం

# విజయవాడ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

- 25 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- ప్రతిరోజూ సగటున 2 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- ఎంతమంది ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళిక
- ఏఐ ఆధారిత నిఘాతో రద్దీ నియంత్రణ, జీపీఎస్ ఆధారిత పారిశుధ్య పర్యవేక్షణ
- ఎంపీ కేశినేని చిన్ని వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఇంద్ర కీలాద్రిపై నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, సమగ్రంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

దసరాశరన్నవరాత్రుల ఉత్సవాల నిర్వహణపై జరి గిన నాలుగో సమన్వయ సమావేశంలో ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, దర్శన ఏర్పాట్లు, ప్రసాదం, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్, భద్రత, క్యూలైన్ నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం విని యోగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు.

ఈ ఏడాది దసరా ఉత్సవాలకు సుమారు 25లక్షల మంది భక్తులువచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తు న్నామని, ప్రతిరోజూ సగటున 2లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని కేశినేని చిన్ని తెలిపారు.

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

భక్తుల సౌకర్యం, భద్రతే ప్రధాన లక్ష్యంగా ఉత్స వాల ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీ తెలిపారు. భక్తులు ఎక్కువసేపు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా రద్దీని ముందుగానే అంచనా వేసి క్యూ లైన్లను క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు దర్శన మార్గాలు, క్యూలైన్లు, వెయిటింగ్ ఏరియాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రసాద కేంద్రా లు, వైద్య కేంద్రాలు, తదితర వివరాలు సులభంగా తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు.

### వెయిటింగ్ ఏరియాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు

భక్తులు వెయిటింగ్ ఏరియాల్లో వేచి ఉండే సమ యంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేసి ఆధ్యాత్మిక కార్యక్రమా లను ప్రసారం చేసేలాలి చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ తెలిపారు. దీంతో భక్తులు వేచి ఉండే సమ యాన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షిస్తూ గడపవచ్చని చెప్పారు.

### లడ్డూ ప్రసాదంలో రాజీ ఉండదు

అమ్మవారి లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సమావేశంలో స్పష్టంగా నిర్ణయించామని కేశినేని చిన్ని తెలిపారు. ప్రసాదం తయారీ, నాణ్యత, నిల్వ, పంపిణీ వంటి ప్రతి దశలో తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. భారీ సంఖ్యలో భక్తులు వచ్చే నేపథ్యంలో ప్రసాదం కోసం భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

### ప్రసాదం ఏటీఎంల ఏర్పాటుపై పరిశీలన

భక్తులకు ప్రసాదం సులభంగా అందేలా ప్రసాదం ఏటీఎంల ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని ఎంపీ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రసాద పంపిణీ కేంద్రాలను క్రమబద్ధీకరించడంతో పాటు, ఆధునిక విధానాలను ఉపయోగించి ప్రసాదం అందించే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అదే విధంగా ఆధునిక ప్రసాదాల తయారీ విధానాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

### భక్తులకు తాగునీరు, వేడిపాలు, బిస్కెట్లు, ఆహార పదార్థాలు..

భక్తుల సౌకర్యార్థం ఉత్సవాల సమయంలో అవసరమైన ప్రాంతాల్లో తాగునీరు, వేడిపాలు, బిస్కెట్లు, ఇతర ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచుతామని ఎంపీ తెలిపారు. భక్తులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడకుండా వెయిటింగ్ ప్రాంతాల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### ముఖ్య ప్రాంతాల్లో వైద్య సిబ్బంది

భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో వైద్య సేవలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని కేశినేని చిన్ని తెలిపారు. ప్రతి ముఖ్య ప్రాంతంలో వైద్య సిబ్బంది, అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామనిలి, అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు వెంటనే వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థ

ఈసారి దసరా ఉత్సవాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించనున్నామని ఎంపీ తెలిపారు.ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థను ఏర్పా టు చేసిలి భక్తులరద్దీ,క్యూలైన్ల పరిస్థితి,వివిధ ప్రాంతా ల్లో ఏర్పడే రద్దీ తదితర అంశాలను నిరంతరం పర్య వేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రద్దీ పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసర మైన చోటమార్గాలను మార్చడం, అదనపు సిబ్బందిని మోహరించడం వంటి చర్యలు చేపట్టేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు.

### క్యూలైన్లలో వెయిటింగ్ సమయం తగ్గించడమే లక్ష్యం

భక్తులు ఎక్కువసేపు క్యూలైన్లలో వేచి ఉండ కుండా చూడటం ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. క్యూలైన్లలో రద్దీని తగ్గించడంతో పాటు, భక్తులకు ఏ మార్గంలో వెళ్లాలి, ఎక్కడికి చేరుకోవాలి, ఏ ప్రాంతంలో ఏ సదుపాయం ఉందిలి అనే విషయాలపై స్పష్టమైన సమాచారం అందేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

### ఆర్జిత సేవల టికెట్లు ఆన్‌లైన్‌లో

అమ్మవారి ఖడ్గమాలార్చన, శ్రీచక్ర నవార్చన, తదితర ఆర్జిత సేవల టికెట్లను భక్తులు సులభంగా పొందేలా ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులో ఉంచు తున్నామని ఎంపీ తెలిపారు. అదేవిధంగా లివాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా ఆర్జిత సేవల టికెట్లు పొందే అవకాశంలి కల్పిస్తున్నామని చెప్పారు. దీంతో భక్తులు నేరుగా వచ్చి టికెట్ల కోసం ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు.

### పరోక్ష సేవలకు కూడా టికెట్లు..

భక్తుల కోసం నిర్వహించే పరోక్ష సేవలకు కూడా టికెట్లు అందుబాటులో ఉంటాయని ఎంపీ తెలిపారు. దూర ప్రాంతాల్లో ఉన్న భక్తులు కూడా అమ్మవారి సేవల్లో భాగస్వాములు అయ్యేలా అవసరమైన విధానాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు.

### దసరాతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు..

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను కేవలం దర్శన కార్యక్రమాలకే పరిమితం చేయకుండా భక్తులకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతిని కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేశినేని చిన్ని తెలిపారు. దసరా ఉత్సవాలతో పాటు సరస్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, నగరోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

### పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం..

దసరా ఉత్సవాల సందర్భంగా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విజయవాడకు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. వారికి అవసరమైన ప్రోటోకాల్, భద్రత, రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో చేపడుతున్నామని చెప్పారు.

### జీపీఎస్ ఆధారిత పారిశుధ్య పర్యవేక్షణ..

ఉత్సవాల సమయంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని కేశినేని చిన్ని తెలిపారు. జీపీఎస్ ఆధారిత పారిశుధ్య పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి, పారిశుధ్య సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారు, ఏ ప్రాంతంలో పారిశుధ్య పనులు పూర్తయ్యాయి, ఎక్కడ మరింత శ్రద్ధ అవసరం అనే అంశాలను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భారీగా భక్తులు వచ్చే నేపథ్యంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.

### ఘాట్ రోడ్డు మూసుకుపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

కొండచరియల కారణంగా ఏదైనా సమయంలో ఘాట్ రోడ్డు మూసుకుపోయే పరిస్థితి ఏర్పడితే, భక్తుల దర్శనానికి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో మహామండపంలోని ఐదు అంతస్తుల నుంచి క్యూలైన్లను వదిలే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసే అంశాన్నిలి పరిశీలిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

### వాహనాల రాకపోకలపై సాంకేతిక పర్యవేక్షణ

కొండపైకి వచ్చే వాహనాల రాకపోకలను కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించనున్నట్లు ఎంపీ తెలిపారు. ఒక్కో వాహనం ఎన్నిసార్లు కొండపైకి వచ్చిందనే విషయాన్ని కూడా పర్యవేక్షించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీంతో అనవసరమైన వాహనాల రాకపోకలను నియంత్రించడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం సులభమవుతుందని తెలిపారు.

### తక్కువ మంది పోలీసులతో సమర్థవంతమైన నిర్వహణ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థలు, రద్దీ నిర్వహణ, వాహనాల పర్యవేక్షణ వంటి చర్యల కారణంగా గతంతో పోలిస్తే తక్కువ మంది పోలీసు సిబ్బందితోనే ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామనిలి ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పోలీసు సిబ్బందిపై అనవసరమైన భారం పడకుండా సాంకేతికతను వినియోగించుకోవడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు ఉంటాయని చెప్పారు.

### అన్ని శాఖల సమన్వయంతో..

దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య, పారిశుధ్య, దేవాదాయ, ట్రాఫిక్ తదితర శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఎంపీ తెలిపారు. ప్రతి శాఖకు సంబంధించిన బాధ్యతలను ముందుగానే స్పష్టంగా నిర్దేశించి, ఉత్సవాల సమయంలో ఎక్కడా సమన్వయ లోపం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యం..

దసరా ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. 25 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మరియు అధికారులు సమష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు.

భక్తులు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సూచించిన మార్గాల్లో ప్రయాణిస్తూ, క్యూలైన్లలో క్రమశిక్షణ పాటించాలని ఎంపీ కేశినేని చిన్ని విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత, సౌకర్యం, సులభ దర్శనం –ఈ మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ ఏడాది దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## 'స్వచ్ఛథాన్ - 2026' టీ-షర్ట్స్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ అంబేద్కర్ కళావేదిక వద్ద మంగళవారం ఉదయం 'హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్వచ్ఛథాన్-2026' టీ-షర్ట్‌ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, అమరావతి రన్నర్స్ కన్వీనర్ రమేష్ రావి,మారథాన్ టైటిల్ స్పాన్సర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఏపీ హెడ్ (ఆపరేషన్స్) పవన్, తదితరులు పాల్గొన్నారు. విజయవాడలో అక్టోబర్ 2న స్వచ్ఛ దివస్ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగే 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమా లపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో 'స్వచ్ఛథాన్-- 2026' మారథాన్ నిర్వహించనున్నారు.



# రూ.35కే కిలో ఉల్లిపాయలు



- తొలి దశలో విజయవాడలోని అన్ని రైతు బజార్లలో నేటి నుండి అమలు
- ధరల స్థిరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఆధార్/రేషన్ కార్డు ఆధారంగా కుటుంబానికి నెలకు 2 కిలోలు
- ప్రజల డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఉల్లిపాయల ధరల పెరుగుదల నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం నుంచి రైతుబజార్ల ద్వారా కేజీ ఉల్లిపాయలను రూ.35కే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలి దశలో విజయవాడ నగరంలోని అన్ని రైతుబజార్లలో సబ్సిడీ ధరకు ఉల్లిపాయల విక్రయాలను ప్రారంభిస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ఆధారంగా ప్రతి కుటుంబానికి నెలకు 2 కేజీల చొప్పున, కేజీ రూ.35ధరకు ఉల్లిపాయలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్ పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని మంత్రులు తెలిపారు. ఉల్లిపాయల ధరల విషయంలో కూడా ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో సబ్సిడీ ధరకు విక్రయాలు చేపడుతున్నట్లు వివరించారు. విజయవాడలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే స్పందన, డిమాండ్‌ను బట్టి తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు బజార్లకు విస్తరించి, సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు అచ్చెన్నాయుడు, మనోహర్ కోరారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మరో నెల రోజుల్లో కొత్త పింఛన్ల మంజూరు, త్వరలో ఇళ్ల స్థలాల పంపిణీ
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- నిడదవోలు నియోజకవర్గంలో 24 రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



నిడదవోలు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంతెనింగ్ ప్రాజెక్ట్(పంచాయతీరాజ్ రూరల్ రోడ్స్) నిధుల క్రింద మంజూరైన రూ. 28.89 కోట్ల నిధులతో 45 కి. మీ పొడవైన 24 రహదారి నిర్మాణ పనులకు మంగళవారం మంత్రి దుర్గేష్ ఘనంగా శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నిడదవోలు రూరల్ మండలం పందలపర్రు, పెరవలి మండలం ఉసులుమర్రు, ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామాల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ పలు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని నిడదవోలు రూరల్, పెరవలి, ఉండ్రాజవరం మూడు మండలాల్లో రహదారుల అభివృద్ధికి రూట్ మ్యాప్ సిద్ధం చేసి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెరవలి మండలంలో 12 కి.మీ. పొడవు గల 6 రహదారి పనులకు రూ. 6.25 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 18 కి.మీ. పొడవు గల 8 రహదారి పనులకు రూ. 13.20 కోట్లు, నిడదవోలు మండలంలో 14 కి.మీ. పొడవు గల 10 రహదారి పనులకు రూ. 9.44 కోట్లు కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. పందలపర్రు గ్రామంలో రోడ్ల అభివృద్ధికి సుమారు రూ. 3 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా పందలపర్రు ఆంజనేయ స్వామి గుడి నుండి ఏటిగట్టు వరకు రహదారి నిర్మాణానికి రూ. 1.24 కోట్లు,పందలపర్రు నుండి రావివారిపాలెం వెళ్లే రహదారి నిర్మాణానికి రూ. 2 కోట్లు కేటాయించామని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో సాగుతున్నాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రధానంగా 'సూపర్ సిక్స్' హామీలు సూపర్ సక్సెస్ అయ్యాయని, రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేనివిధంగా 'శాస్కి' పథకం ద్వారా నిడదవోలు నియోజకవర్గానికి రూ. 28 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటికే పల్లె పండుగ 1.0, 2.0 ద్వారా నియోజకవర్గంలో పలు రోడ్లు నిర్మించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో రోడ్డుపై కనీసం తట్టెడు మట్టి కూడా వేయని దుస్థితి ఉండేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో అందమైన రహదారులను నిర్మిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు.. గత ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు కేవలం అరాచకాలు చేసి అధికారాన్ని అనుభవించిందే తప్ప, కనీసం ఒక కొత్త రోడ్డు కూడా వేయలేదని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే కొందరు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం విషయానికొస్తే... ఇప్పటికే కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించామని, మరో నెల రోజుల్లో కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇళ్ల స్థలాలు, ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన గృహసముదాయాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామని, మున్సిపల్ శాఖ మంత్రి పీ నారాయణను స్వయంగా ఆ ప్రాంతాలకు తీసుకెళ్లి చూపించామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

ఈ పర్యటనలో భాగంగా పందలపర్రు గ్రామంలోని అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

# సోషల్ మీడియా కాలంలో పెరిగిన సైబర్ వేధింపులు

- మహిళలు అప్రమత్తంగా ఉండాలి, వెంటనే ఫిర్యాదు చేయాలి
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ

తిరుపతి (చైతన్యరథం): మహిళలకు ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ (భౌతిక వేధింపులు) ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ (సైబర్ వేధింపులు) ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను నిరంతరం సంప్రదించడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయం సెనేట్ హాల్‌లో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారు.

అనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

### మానసిక బలం కూడా అవసరం

మహిళల భద్రతకు చట్టాలు, పోలీసు వ్యవస్థతో పాటు మానసిక బలం కూడా అవసరమని శైలజ అన్నారు. వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. 'సమాజం ఏమనుకుంటుంది.. బంధువులు ఏమంటారు' అనే ఆలోచనతో సమస్యను దాచిపెట్టకూడదన్నారు. సమస్యను ముందుగానే



గుర్తించి ఫిర్యాదు చేస్తే మరింత తీవ్రం కాకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.

### హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన

మహిళలు అత్యవసర సమయంలో 181 మహిళా హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు, 1930 సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. జీరో ఎఫ్ఐఆర్‌పై కూడా మహిళలకు అవగాహన అవసరమన్నారు. ఫిర్యాదు సమయంలో అవసరమైతే మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు ఉందని చెప్పారు.

### వేధింపులను ఉపేక్షించొద్దు

ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, స్టాకింగ్ వంటి ఘటనలను సాధారణంగా తీసుకోరాదని శైలజ అన్నారు. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, పోలీసులు, సహాయ వ్యవస్థల అండ తీసుకోవాలని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించి, అనుచిత ప్రవర్తన ఎదురైతే తల్లిదండ్రులకు చెప్పేలా ప్రోత్సహించాలని కోరారు.

కార్యక్రమంలో తిరుపతి అదనపు ఎస్పీ శ్రీలత, ఎస్ఐ ఏ. జయస్వాములు, న్యాయ నిపుణురాలు డా. కె. శ్రావణి, ఎస్వీ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం సైకాలజిస్ట్, కౌన్సిలర్ డా. ఎస్. విశ్వనాథ్‌రెడ్డి, మహిళా కమిషన్ సలహాదారు ఆర్. సూయజ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- సచివాలయాలు, సీసీ రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ భవనాలతో గ్రామాలకు కొత్త రూపు
- మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రూరల్ మండలంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.1.27 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించి, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పారు.

### రూ.40 లక్షలతో స్వర్ణ గ్రామం సచివాలయ భవనం

తోటపేట గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన స్వర్ణ గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. గ్రామస్థులకు ప్రభుత్వ సేవలు మరింత చేరువగా, సులభంగా అందేలా సచివాలయ వ్యవస్థ పనిచేయాలని మంత్రి సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, గ్రామస్థాయిలోనే ప్రభుత్వ సేవలు అందేలా సచివాల య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

### రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, కల్వర్టు

వెల్ల గ్రామంలో రూ.50 లక్షల అంచనా విలువతో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టు పనులకు మంత్రి సుభాష్ ప్రారంభించారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు బాగుంటేనే అభివృద్ధి వేగం పుంజుకుంటుంది. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నాం. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను వేగంగా పూర్తి చేసారని మంత్రి వెల్లడించారు.

### వేగాయమ్మపేటలో 13 కల్వర్టులు..

వేగాయమ్మపేట గ్రామంలో రూ.27.85 లక్షల అంచనా వ్యయంతో 13 కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి ప్రవాహం కారణంగా ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు కల్వర్టుల నిర్మాణం చేపట్టిన్నట్లు తెలిపారు.

### అంగన్‌వాడీ భవనాలకు రూ.10 లక్షలు

మాలపాడు, తోటపేట గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను ఆధునికరించి ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షలతో పునర్నిర్మించిన భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ చిన్నారులకు సురక్షితమైన, సౌకర్య వంతమైన వాతావరణంలో విద్య, పౌష్టికాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు కోసం చేసే ప్రతి పని ముఖ్యమే. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. గ్రామాల్లో అవసరమైన చోట మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తాం అని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం రూరల్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఎంపీడీవో పద్మజ్యోతి, ఏఈ యేసురత్నం, కూటమి పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో ప్రభుత్వం

- గత ప్రభుత్వ హయాంలో సర్వీస్ రూల్స్ లేకుండా నియామకాలు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో పరిస్థితి సరిదిద్దుతున్నాం
- ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు, ఆరేళ్ల స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్‌కు అనుమతి
- డిమాండ్లు పరిష్కరిస్తున్నా కావాలనే దుష్ప్రచారం
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

అమరావతి (చైతన్యరథం): స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎటువంటి సర్వీస్ రూల్స్ లేకుండా 1.24 లక్షల మందిని నియమించి గందరగోళం సృష్టించిందని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సచివాలయ వ్యవస్థను, ఉద్యోగుల సర్వీసులను స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని వెల్లడించారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసి, ఇప్పటివరకు 15,000కు పైగా ప్రమోషన్లు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. 6 సంవత్సరాల స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్‌కు అనుమతి ఇచ్చామని.. దీనివల్ల ప్రభుత్వంపై రూ.150 కోట్ల ఆర్థిక భారం పడుతోందని చెప్పారు.

ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏఏఎస్), వేగవంతమైన క్యాజువల్ లీవ్ (సీఎల్) మంజూరు విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతినెల 2, 4వ బుధవారాల్లో డైరెక్టర్ స్థాయిలో, అలాగే జిల్లా స్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించడమే జీవో 11 ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఉద్యోగుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తున్నప్పటికీ ధర్నాలు చేయడం, అమానవీయంగా వ్యవహరించడం వెనుక ఉన్న శక్తులు ఎవరని ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ ప్రభుత్వ నిర్ణయాలను, పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని తెలిపారు.

ఉద్యోగులను రెచ్చగొడుతూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు కొందరు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోనే ప్రమోషన్ ఛానల్స్, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, సెలవుల సదుపాయాలు కల్పించామన్నారు. నోషనల్ ఇంక్రిమెంట్, కేడర్ మార్పులపై వైసీపీ ప్రభుత్వంలో ఎందుకు నిర్ణయం తీసుకోలేకపోయారని ప్రశ్నించారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై ఇప్పటికే చర్చలు జరిపి పలు అంశాలను పరిష్కరించామని తెలిపారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని అన్నారు. విజయవాడ ధర్నా సందర్భంగా బందోబస్తులో ఉన్న సీఐ విధుల్లో చనిపోతే కడప జిల్లాకు చెందిన ఉద్యోగుల వాట్సాప్ అకౌంట్లో కొందరు మాట్లాడిన మాటలు అమానవీయంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆ వాట్సాప్ ఎకౌంట్ చాట్‌ను మంత్రి డోలా మీడియా ముందు ప్రదర్శించారు.

# విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం

- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఎం.కొండూరులో రూ.94.97 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

తిరువూరు (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేసేలా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎం.కొండూరులో రూ.94.97 కోట్ల వ్యయంతో ఏపీ ట్రాన్స్‌కో నిర్మించిన 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి రావడంతో ఎం.కొండూరు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ముఖ్యంగా లో-ఓల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు గృహ, వ్యాపార, పారిశ్రామిక వినియోగదారులకు మరింత నాణ్యమైన, స్థిరమైన విద్యుత్‌ను అందించే అవకాశం ఏర్పడింది.

కాగా రాష్ట్రంలో విద్యుత్ మౌలిక వసతులను ఆధునీకరిస్తూ, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.



# మైనింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

- నిర్దేశిత గడువులు తప్పనిసరిగా పాటించాలి
- అధికారులకు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): మైనింగ్ దరఖాస్తులకు సంబంధించి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) జారీ ప్రక్రియలో ఎలాంటి జాప్యంలేకుండా నిర్దేశిత గడువుల్లోనే దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఓఎంఈపీఎస్ 2.0 ద్వారా అమలు చేస్తున్న కాలపరిమితితో కూడిన ఎన్‌ఓసీ ప్రక్రియను పక్కాగా అమలుచేయాలని స్పష్టంచేశారు. మైనింగ్ దరఖాస్తుల పరిష్కారంలో మైన్స్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు, దరఖాస్తుదారులకు ఇబ్బందులులేకుండా చేయాలని ఆదేశించారు.

మైన్స్, జియాలజీ శాఖ అధికారులు, ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు, జిల్లా అటవీ శాఖ అధికారులు, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ శాఖకు చెందిన అధికారులతో ముఖేష్ కుమార్ మీనా మంగళవారం సచివాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్ దరఖాస్తుల పరిష్కారం, ఎన్‌ఓసీల జారీ, పెండింగ్ దరఖాస్తులు, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల పురోగతి అంశాలపై సమీక్షించారు. ప్రతి దరఖాస్తు ఏ అధికారి వద్ద ఎంతకాలంగా ఉందో ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే విధానం ఉన్నందున, ప్రతి ఒక్కరూ నిర్దేశిత గడువుల్లో చర్యలు తీసుకోవాలని సూచించారు.



కొత్త విధానం ప్రకారం తహసీల్దార్‌కు ఎన్‌ఓసీ జారీ చేయడం లేదా తిరస్కరించడం కోసం 14 రోజుల గడువు ఉంటుందని, ఈ గడువులో చర్యలు తీసుకోకపోతే దరఖాస్తు ఆటోమేటిక్‌గా జాయింట్ కలెక్టర్‌కు వెళ్తుందన్నారు. జాయింట్ కలెక్టర్ ఏడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని, అక్కడ కూడా నిర్ణీత గడువులో పరిష్కారం కాకపోతే దరఖాస్తు జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్తుందని వివరించారు. ప్రతి దశలో సంబంధిత అధికారులతో పాటు మైన్స్ డైరెక్టర్‌కు కూడా ఆన్‌లైన్ ద్వారా పూర్తి సమాచారం అందుతుందన్నారు.

పెండింగ్ దరఖాస్తులను జాయింట్ కలెక్టర్లు, తహసీల్దార్లు ప్రత్యేకంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మీనా సూచించారు. తహసీల్దార్ల స్థాయిలో జాప్యం జరగకుండా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం లేదా నిర్లక్ష్యం వహించడం జరిగితే సంబంధిత అధికారిని బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.

మైన్స్ అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఎన్‌ఓసీ కోసం రెవెన్యూ అధికారులకు పంపాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న లీజులను స్పష్టంగా చూపిస్తూ ఏరియా ప్లానను ఆన్‌లైన్‌లో సమర్పించాలని,రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌కు 500మీటర్ల పరిధిలో ఉన్న భూములకు సంబంధించి తహసీల్దార్‌కు ఎన్‌ఓసీ అభ్యర్థన పంపడంతోపాటు సంబంధిత జిల్లా అటవీ అధికారికి కూడా అదే సమయంలో సమాచారం ఇవ్వవలసిఉంటుందని చెప్పారు.

అసైన్డ్, పట్టా భూములకు సంబంధించిన దరఖాస్తుల విషయంలో తాజా భూ రికార్డుల ఆధారంగా అసైనీలు, పట్టాదారుల వివరాలను నమోదు చేసి, వారి సమ్మతి తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని భూముల విషయంలో రెవెన్యూ, అటవీ, మైన్స్ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి నిర్ణీత విధానాన్ని పాటించాలని ఆదేశించారు.

ఓఎంఈపీఎస్ 2.0లో దరఖాస్తులపై తీసుకున్న ప్రతి చర్య, నమోదు చేసిన వ్యాఖ్యలు, పత్రాల అప్‌లోడ్, తదుపరి అధికారికి పంపిన వివరాలు ఇలా అన్ని ఆన్‌లైన్‌లో నమోదవుతాయని అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ దరఖాస్తులపై ఉన్నతస్థాయిలో కూడా పర్యవేక్షణ జరిగేలా ఈ విధానం రూపు దిద్దుకుందన్నారు.

ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టర్ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్, అదనపు డైరెక్టర్ డి. శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ చౌదరి సచివాలయం నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులు, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

### 35 వేల మంది విద్యార్థులతో
## నేడు స్వచ్ఛ పాఠశాల

**- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకునే దిశగా ఎంటీఎంసీ**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటీఎంసీ) ఆధ్వర్యంలో బుధవారం భారీ స్థాయిలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 35,000 మంది విద్యార్థులు భాగస్వామ్యం కానున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పొడి చెత్తను బాధ్యతా యుతంగా పారవేయడం, చెత్తను వేర్వేరుగా సేకరించడం, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రమైన పరిసరాల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. 35 వేల మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ చేపడుతున్న ఈ భారీ కార్యక్రమం ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు సాధించే దిశగా ఎంటీఎంసీ చర్యలు చేపడుతోంది. విద్యార్థులు, పాఠశాలలు, అధికారులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు.




# దేశానికే ఆదర్శం.. 'పేదల సేవలో' కార్యక్రమం

- పెన్షన్ ద్వారా ఆర్థిక భద్రత, ఆత్మగౌరవం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం కూటమి ప్రభుత్వ లక్ష్యం
- అధికారంలోకి వచ్చాక పెన్షన్లకే రూ.76 వేల కోట్ల వ్యయం
- వచ్చే నెల నుంచి కొత్త పెన్షన్లు
- ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత

అమరావతి (చైతన్యరథం): దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో 'పేదల సేవలో' కార్యక్రమం కొనసాగుతోందని ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వృద్ధాప్యం అనేది బలహీనత కాదని, అదేవిధంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు కూడా బలహీనులు కారన్నారు. వారందరూ బలంగా, ధైర్యంగా ఉండాలని, సమాజంలో వారికి ఒక గుర్తింపు ఉండాలని, వారికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత అన్న నందమూరి తారక రామారావు రూ.35తో పెన్షన్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. రూ.35తో ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పెన్షన్ పథకాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.4 వేల వరకు పెంచారని చెప్పారు. ఈ ఘనత తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వానిదేనన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ పెన్షన్ ఇంత పెద్ద మొత్తంలో ఇవ్వడం లేదని, ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. సామాజిక పింఛన్ రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల చొప్పున పెన్షన్లు అందిస్తూ ప్రతి ఒక్కరినీ ఆదుకుంటూ వారు కుటుంబాలతో సంతోషంగా ఉండేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్నచిన్న ఖర్చులకు కూడా ఇతరులపై, కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా జీవించాలనే మంచి లక్ష్యంతో చంద్రబాబు నాయుడు పెన్షన్‌ను పెంచారని పీతల సుజాత తెలిపారు. వృద్ధులకు నడవడానికి కర్ర అవసరమయ్యే వయసులో, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు జీవించడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.

### ఒకటో తేదీనే ఇంటివద్దకు పెన్షన్

సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని పీతల సుజాత తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలను ఆర్థికంగా ఆదుకుంటూ ఒకటో తేదీనే వారి ఇంటి వద్ద పెన్షన్లు అందిస్తూ వారి ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు వారి హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. మనల్ని నిలబెట్టిన వారిని మళ్లీ నిలబెట్టే బాధ్యతను చంద్రబాబు ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ద్వారా వారి గౌరవాన్ని కాపాడుతూ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. పెన్షన్ల పంపిణీ విషయంలో చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని కూటమి ప్రభుత్వం సృష్టించిందన్నారు. ఇప్పటివరకు రూ.76 వేల కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేశామని, వచ్చే ఒకటో తేదీ నుంచి దాదాపుగా రూ.మూడు వేల కోట్లతో కొత్త పెన్షన్లు కలిపి అందించబోతున్నామని పీతల సుజాత తెలిపారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, ఒక కుటుంబానికి ఆర్థిక భద్రతను కల్పిస్తుందని అన్నారు. అది ఆర్థిక భరోసా, భద్రత, ధైర్యంతో పాటు ఆత్మగౌరవాన్ని కూడా కల్పిస్తుందని చెప్పారు.

### 62 లక్షల మంది పేదలకు ఎన్టీఆర్ భరోసా

ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రతి నెల అందుతున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా ఉంటోందని, వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తోందని పీతల సుజాత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల మంది పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులు, పూర్తిగా మంచానికే



పరిమితమైన వారిలో ధైర్యం, సంతోషాన్ని కల్పిస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపుగా 2.30 లక్షల మందికి స్పౌజ్ పెన్షన్లు కూడా మంజూరు చేసినట్లు పీతల సుజాత తెలిపారు. పెన్షన్ పంపిణీలో ఎదురయ్యే సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు వాట్సాప్‌లో 'మనమిత్ర' కార్యక్రమాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. దీని ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

### ఇంటింటికీ పెన్షన్లు.. సమస్యలకు పరిష్కారం

'స్వర్ణ గ్రామం–స్వర్ణ వార్డు' సిబ్బంది ద్వారా ఇంటింటికీ పెన్షన్లు అందిస్తూ, లబ్ధిదారులకు అన్ని వివరాలను తెలియజేస్తున్నామని పీతల సుజాత చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పకడ్బందీగా చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే పెన్షన్ల కోసం ప్రతి ఏటా దాదాపుగా రూ.33 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని ఆమె తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ పేదలకు ఇంత మొత్తంలో పెన్షన్ ఇవ్వడం లేదని, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ద్వారా ప్రతి కుటుంబాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఐదేళ్ల కాలంలో రూ.1.70 వేల కోట్ల పెన్షన్ల పంపిణీ కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.

### వైసీపీ పాలనలో రూ.84 వేల కోట్లు మాత్రమే

ఐదేళ్ల వైసీపీ పాలనలో పెన్షన్ పంపిణీ కోసం కేవలం రూ.84 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పీతల సుజాత విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో పెన్షన్లు, సంక్షేమం కోసమే రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఐదేళ్ల కాలంలో దాదాపుగా రూ.4 లక్షల కోట్లను సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేయగా, జగన్‌రెడ్డి ప్రభుత్వం దిగిపోయే సమయంలో పెట్టి వెళ్లిన రూ.40 వేల కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలన్నింటినీ కూటమి ప్రభుత్వం చెల్లించి ఆ బాకీ తీర్చిందన్నారు.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

వైసీపీ ప్రభుత్వ హయాంలో పెన్షన్‌దారులను మోసం చేశారని పీతల సుజాత విమర్శించారు. ఒకేసారి రూ.3 వేలకు పెంచుతామని చెప్పి సంవత్సరానికి రూ.250 చొప్పున మాత్రమే పెంచుతూ వచ్చి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే అంతకు ముందు మూడు నెలల పెన్షన్ బకాయిలు కలిపి ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి పండుగ వాతావరణంలో పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఇది సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తోందని పీతల సుజాత తెలిపారు.

చైతన్యరథం

# దౌర్జన్యంగా వైసీపీ నేతల భూకబ్జా

- అధికారులపై వైసీపీ నేతల ఒత్తిడి.. విద్యుత్ కనెక్షన్‌కు అడ్డంకులు
- పోలీసు ఉన్నతాధికారి బంధువులమంటూ రూ.11 లక్షల మోసం
- భూ వివాదంలో పోలీసుల దౌర్జన్యం
- రీ-సర్వే మాయాజాలం, 44 సెంట్ల భూమి తగ్గించి వేధింపులు
- న్యాయం కోసం టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ సమస్యలపై అర్జీదారులు తరలి వచ్చారు. అర్జీదారుల నుంచి శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు, ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ఏలూరు జిల్లా పోలవరం మండలం పాతపట్టిసీమ గ్రామానికి చెందిన బందెల చిన్ని అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్లు 126(0.87 ఎకరాలు), 127(0.44 ఎకరాలు),313(1.99 ఎకరాలు) గల భూమిని 1978నుంచి రాళ్లు,తుప్పలు తొలగించి వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకుని, పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు కొందరు రాజకీయ పరపతిని,నాటి అధికారుల అండను చూసుకుని ఈ భూమిని అన్యాయంగా ఆక్రమించుకున్నారు. దీనిపై 2024 నుంచి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎన్నో వినతులు అందించాం. కలెక్టర్ రివ్యూ మీటింగ్‌లో కమిషన్ ఛైర్మన్ సమక్షంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, సదరు భూమి వివాదంలో ఉన్నందున ఎవరూ ప్రవేశించవద్దని ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ, ఆ ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ఆక్రమణదారులు దౌర్జన్యంగా ఆ భూమిలో వరి నాట్లు వేశారు. తమ జీవనాధారమైన పొలం వద్దకు వెళ్లిన తమపై కర్రలు, రాళ్లు, కొడవళ్లతో దాడులు చేస్తూ "చంపేస్తాం" అని బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతకుద్దూరు గ్రామానికి చెందిన అమాజీ,జాన్ పాల్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు కొంత స్థలం ఉందన్నారు. అందులో గుడిసె నిర్మించుకున్నాం.. దానికి విద్యుత్ కనెక్షన్ పర్మిషన్ కోసం తహశీల్దార్, విద్యుత్ శాఖ ఏఈ, పంచాయతీ సెక్రటరీని సంప్రదించగా వారు కరెంట్ ఇవ్వడం కుదరదంటూ తిరస్కరిస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి స్థానిక వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో కలిసి అధికారులపై ఒత్తిడి తీసుకువస్తూ ఆ స్థలానికి విద్యుత్ ఇవ్వవద్దని అడ్డుకుంటున్నారు. అంతేకాకుండా, గ్రామంలోని ఎస్సీ దళితుల కులం, సర్టిఫికెట్ల వివరాలు అడుగుతూ మానసికంగా వేధింపులకు గురిచేస్తూ నోటీసులు పంపుతున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరుకు చెందిన నిర్మలాదేవి విజ్ఞప్తి చేస్తూ.. విజయవాడలోని ఒక పోలీసు ఉన్నతాధికారి బంధువులమని చెప్పుకుంటూ ఇద్దరు వ్యక్తులు తన వద్ద నుంచి దాదాపు 11లక్షల రూపాయలు తీసుకుని ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆ మొత్తంలో కొద్దిపాటి సొమ్ము మాత్రమే ఇచ్చి, మిగిలిన డబ్బులకు చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేశారు. ఇటీవల తాను విజయవాడ వెళ్లగా తనపై దాడి చేసి తన ఒంటిపై ఉన్న 12 కాసుల బంగారు నగలను బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించారు. 'పోలీసు ఉన్నతాధికారితో మాట్లాడిస్తాం రా' అంటూ బెదిరిస్తూ ఆటోలోకి ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు దౌర్జన్యం చేయగా, ఎలాగోలా వారి బారి నుంచి ప్రాణాలు దక్కించుకున్నాను. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం బసినికొండ గ్రామానికి చెందిన సంద్ర హరినాథ్ నాయుడు విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ సర్వే నెంబర్ 702లో తనకు 1 ఎకరం 78 సెంట్ల భూమి ఉండగా, దీనికి సంబంధించి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ అమల్లో ఉందన్నారు. అయితే దీనిపై మదనపల్లె పోలీసులు జోక్యం చేసుకుని కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ రద్దు చేసుకోవాలని ఒత్తిడి తెస్తూ దౌర్జన్యంచేస్తున్నారు.తనపై చేయి కూడా చేసుకున్నారు. దీనిపై పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామానికి చెందిన సత్య వెంకట లక్ష్మీ సౌజన్య విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 1992లో రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ద్వారా సర్వే నెంబర్లు 74, 75, 76లో కొనుగోలు చేసిన భూమి అప్పటి నుంచి ఇప్పటివరకు తమ ఆధీనంలోనే ఉందన్నారు. ఎఫ్.ఎం.బి. ప్రకారం అన్ని హద్దులూ సరిగ్గానే ఉన్నాయి. రీ-సర్వే సందర్భంగా 15-04-2026న ఫారమ్-34 ద్వారా 48 సెంట్ల భూమి తగ్గిందని రెవెన్యూ సిబ్బంది చూపించారు.దీనిపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ 21-04-2026నే నిబంధనల ప్రకారం ఫారమ్-35దాఖలు చేసినప్పటికీ, అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు, పరిశీలనా చేయలేదు. తాజా అడంగల్ 1(బి)లో మొత్తం 0.44 సెంట్ల భూమిని తగ్గించేశారు. ఇందులో పోలసానపల్లి గ్రామ పరిధిలోని 26 సెంట్ల భూమి తమ భూమిలోకి ఓవర్‌లాప్ అయినట్టు చెబుతూ, ఆ ఫైల్ జాయింట్ కలెక్టర్ వద్ద పరిశీలనలో ఉందని రెవెన్యూ సిబ్బంది దాటవేస్తున్నారు. ఇది కాకుండా మరో 18 సెంట్లు అదనంగా కలిపి మొత్తం 44 సెంట్లను రికార్డుల నుంచి అన్యాయంగా తొలగించారు.తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన జమళ్ళమూడి సుధీర్ విజ్ఞప్తిచేస్తూ..మంగళగిరి మండలం ఆత్మకూరు పరిధిలో తన ఆధ్వర్యంలోని 'భావన రైస్' సంస్థ గత ఏడేళ్లుగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో 200కి పైగా బ్రాంచ్‌లతో విస్తరించిందన్నారు. దాదాపు 304 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తుండగా, అందులో 80శాతానికి పైగా మహిళలకే ఉపాధి కల్పిస్తున్నాము. సంస్థలో సేల్స్ మేనేజర్‌గా చేరిన ఒక వ్యక్తి,అబద్దాలు చెప్పి అతడి భార్యకు కూడా ఉద్యోగం ఇప్పించాడు. కొద్ది రోజులకే ఇద్దరూ కలిసి కంపెనీకి చెందిన మూడు పెన్ డ్రైవ్‌లు, డేటా పుస్తకాలు, అధికారిక ఫోన్, సిమ్ కార్డులను దొంగిలించి పారిపోయారు. దొంగిలించిన డేటాతో మరో సంస్థ పేరుతో కొత్త వ్యాపారం ప్రారంభించారు. వారు తమ కుటుంబ సభ్యులమని నమ్మబలుకుతూ భావన రైస్ కస్టమర్లు, డిస్ట్రిబ్యూటర్లకు తక్కువ ధరకు బియ్యం ఇస్తామని చెప్పి సంస్థ వ్యాపారాన్ని దెబ్బతీశారు.దీనివల్ల దాదాపు రూ. 5 కోట్ల మేర ప్రత్యక్ష నష్టం వాటిల్లింది. డేటాను తిరిగి ఇవ్వాలని ఎస్పీ గ్రీవెన్స్ విచారణలో సీఐ ఆదేశించినప్పటికీ వారు లెక్కచేయలేదు. ఇటీవల ఎర్రబాలెం వద్ద సదరువ్యక్తి బహిరంగంగా మాట్లాడుతూ.. అతడిపై ఫిర్యాదు చేసినందుకు తమను రౌడీ మూకలతో చంపేస్తానని, రాడ్డుతో తల పగలగొడతానని బెదిరింపులకు దిగాడు. తగుచర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం దాసుళ్ళపాలెం గ్రామానికి చెందిన మెదుగుపరవు మౌలేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 66/14ఎ నందు గల 7సెంట్ల ఖాళీ నివేశన స్థలాన్ని 21-03-2009న అప్పిడి రామకృష్ణారెడ్డి వద్ద కొనుగోలు చేసి మైలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపారు. ఈ స్థలంపై ఒక వ్యక్తి కన్నేసి ఆక్రమించేందుకు యత్నించగా, తాము మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించి ఓ.ఎస్. నెం.191/2026 ద్వారా అధికారికంగా ఇంజంక్షన్ ఉత్తర్వులు పొందాం. ఈ ఉత్తర్వులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా లిఖితపూర్వకంగా అందజేశాం. అప్పటి నుండి తన కుటుంబంపై దౌర్జన్యాలకు దిగుతూ స్థలం ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున మైలవరం సబ్ రిజిస్ట్రార్ తిరస్కరిస్తారని భావించి సదరు వ్యక్తి వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ విస్సన్నపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి 17-09-2026న అతడి పెద్ద కుమార్తె పేరిట అక్రమంగా గిఫ్ట్ డీడ్ చేయించారు. తన స్థలాన్ని కలుపుతూ తప్పుడు హద్దులు సృష్టించి మోసపూరిత రిజిస్ట్రేషన్ జరిపించారు. ఇటీవల తమ స్థలానికి కంచె వేసుకుంటుండగా అందరూ కలిసి వచ్చి కంచెను పీకివేసి మళ్లీ గొడవకు దిగారు.ఎదురు తిరిగితే మహిళలతో తప్పుడు కేసులు పెట్టిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

సత్యసాయి జిల్లా బత్తలపల్లికి చెందిన మాదినేని సొల్లమ్మ విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 32-10(పాత పాసుపుస్తకం ప్రకారం) నందు తమకు వాస్తవంగా 5 ఎకరాల 65సెంట్ల భూమి ఉందన్నారు. అయితే ఇటీవల నిర్వహించిన రీ-సర్వేలో ఈ విస్తీర్ణాన్ని 4ఎకరాల 84సెంట్లుగా తగ్గించి నమోదు చేశారు. దాదాపు 81 సెంట్ల భూమిని డి.కె.ల్యాండ్ పేరుతో అన్యాయంగా తొలగించారు. ప్రస్తుతం వెబ్‌ల్యాండ్‌లో 4.84 ఎకరాలు చూపిస్తున్నప్పటికీ,గత 5 సంవత్సరాలుగా 1-బి రికార్డు రాలేదు.సదరు రికార్డుల్లో అసలు హక్కుదారు అయిన తమ పేరు వేరే ముగ్గురు వ్యక్తుల పేర్లను అక్రమంగా నమోదుచేశారు. ఇదే సర్వే పరిధిలో దాదాపు 1 ఎకరా 70 సెంట్ల మిగులు భూమిని తమ కుటుంబమే స్వయంగా సాగు చేసుకుంటోంది. దానికి సంబంధించిన పట్టా ఫారాలు,రిజిస్ట్రేషన్ పత్రాలు, పాత పాసుపుస్తకాలు తమ వద్ద ఉన్నప్పటికీ అధికారులు పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు చేయలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా ముసునూరు మండలం తాళ్లవల్లి గ్రామానికి చెందిన సురేఖ విజ్ఞప్తిచేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్లు 90, 91లలో మొత్తం 13 ఎకరాల 51 సెంట్ల భూమి తమకు సంక్రమించిందన్నారు. సర్వే నెం. 91లో 1 ఎకరా 85 సెంట్ల భూమిని 2004లో రిజిస్టర్డ్ డీడ్ ద్వారా కొనుగోలు చేశాను. సర్వే నెం.90లో 3ఎకరాల భూమి తాత లేట్ కనకమేడల రామకోటేశ్వరరావు ద్వారా 2005లో పసుపు కుంకుమల కింద దాఖలైంది. సర్వే నెం.90లోనే మరో 8 ఎకరాల 66 సెంట్ల భూమి తల్లిదండ్రులైన లేట్ యలమంచిలి వీరభద్రరావు, భారతిల నుంచి పసుపుకుంకుమల రూపేణా సంక్రమించింది. గత కొన్ని దశాబ్దాలుగా ఎలాంటి వివాదాలు లేకుండా ఈ భూమిలో సాగు చేసుకుంటున్నాం. ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్లు తమ వద్దే ఉన్నాయి. ఇటీవల రీ-సర్వే పేరుతో తహశీల్దార్ కార్యాలయం నుండి నోటీసులు జారీచేయగా, కలెక్టర్ కార్యాలయంలోని 'ప్రజాదర్బారు'తోపాటు తహశీల్దార్‌కు అన్ని రికార్డులతో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. అయితే, జూలై 1వ తేదీన క్షేత్ర పరిశీలనకు వచ్చిన సబ్-కలెక్టర్ ఈ భూమి"అటవీ భూమి నుంచి జిరాయితీగా మార్చిన పాత ఆర్డర్ కాపీ" తీసుకురావాలని ఆదేశించారు. కేవలం పట్టాదారు పాసుపుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా, ఇటీవలి నోటీసుల్లో వాస్తవ విస్తీర్ణం కంటే తక్కువ విస్తీర్ణాన్ని అధికారులు చూపిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్‌జిల్లా విజయవాడకు చెందిన యలమంచిలి లక్ష్మీ విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా జిల్లా గుడివాడ మండలం పరిధిలోని గంగాధరపురం సర్వే నెంబర్ 26/1లో తమ తాత వీరమాచనేని రామకృష్ణయ్య 1984లో (డాక్యుమెంట్ నెం. 3670/1984) 50సెంట్ల భూమిని కొనుగోలు చేశారన్నారు. తాత పొలంతోపాటు పక్కనే ఉన్న ఇతరుల భూములను కలిపి పంచాయతీ, రెవెన్యూ శాఖల అనుమతులతో డీటీసీపీ లేఅవుట్ ప్లాన్ నెం. 574/85 పేరుతో అప్రూవల్ పొందారు. రామకృష్ణయ్య మరణానంతరం ఆయన ఏకైక వారసుడైన నా తండ్రి వీరమాచనేని వెంకటేశ్వరరావు నుండి 2005లో రిజిస్టర్డ్ దఖలు దస్తావేజు ద్వారా ఈ ఆస్తి తమ పేరిట బదిలీ అయింది. తాము ఇతర ప్రాంతంలో నివసిస్తుండటంతో, స్థలానికి సంబంధించిన హద్దురాళ్లు కనిపించకుండా పోయాయి. దీనిపై హద్దులు తేల్చాలని కోరుతూ మూడు నెలల క్రితం మండల సర్వేయర్‌కు అర్జీ పెట్టుకున్నా ఇప్పటివరకూ స్థల పరిశీలన చేయలేదు. ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నా ఎటువంటి స్పందనా రాలేదు. ఇదే అదనుగా భావించిన కొందరు వ్యక్తులు సదరు లేఅవుట్‌లోని ప్రభుత్వ రోడ్లు, పార్కు కేటాయించిన స్థలాలతో పాటు ప్రైవేట్ ప్లాట్లను కూడా అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం మదనపుల్లలచెరువు గ్రామానికి చెందిన బండి శివరామిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్లు 349-1, 174-2, 320-6, 221-1, 394-4 తదితర ప్రాంతాల్లో ఉన్న స్థలాలు, పొలాలను గ్రామ నాయకుల అండదండలతో స్థానికులు కొందరు అక్రమంగా ఆక్రమించి గోడలు కట్టారు. బావిని పూడ్చివేయడమే కాకుండా చేను సరిహద్దు రాళ్లను తొలగించారు. తన పొలాల్లోని డ్రిప్ పైపులు, కరెంట్ మోటార్లను సుమారు 14 సార్లు తగలబెట్టారు. బొప్పాయి, మొక్కజొన్న, కంది పంటలను బలవంతంగా కోసుకుపోయి లక్షల్లో నష్టం చేశారు. అడ్డుకోబోతే తనపై భౌతిక దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారు. తన కుమార్తె ప్రసవ సమయంలో గ్రామ సంప్రదాయాలను సైతం అడ్డుకుని అవమానించారని, తనకు ఎవరూ పనులకు వెళ్లకూడదని, ఆర్థిక లావాదేవీల సొమ్ము ఇవ్వకూడదని గ్రామ నాయకులు హుకుం జారీ చేసి సుమారు రూ. 3 కోట్ల మేర నష్టం కలిగించారు. పోలీసులకు, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా రాజకీయ ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేదు. తనను వాహనంతో ఢీకొట్టి చంపేస్తామని బెదిరిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ గ్రామానికి చెందిన భాస్కరరావు విజ్ఞప్తి చేస్తూ.. కామవరపుకోట మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 1234/2లో గల దాదాపు ఒక ఎకరం ప్రభుత్వ అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైందన్నారు. నిరుపేదల జీవనోపాధి కోసం ఉద్దేశించిన ఈ ప్రభుత్వ భూమిని ఆర్థికంగా, సామాజికంగా పలుకుబడి కలిగిన సంపన్నులు ఆక్రమించుకున్నారు. దీనివల్ల అసలైన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కావున కబ్జాదారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## కూటమి పాలనలో పేదలకు ఇళ్ల పట్టాభిషేకం : ఎమ్మెల్యే వెలగపూడి

**● విశాఖ తూర్పు నియోజకవర్గంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ**




విశాఖపట్నం తూర్పు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గం 12వ వార్డు, రాధకృష్ణ కల్యాణమండపంలో పేదలకు పట్టాభిషేకంలో భాగంగా 9,10,11,12,వార్డులో ఉన్న ఉన్న పేదలకు, కాన్వెన్స్ డీడ్, రిజిస్ట్రేషన్ దస్త్వేజులను, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిదిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశాఖనగరంలో ఆంధ్ర యూనివర్సిటీ వేదికగా ఈనెల 19వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సుమారు 26 వేల మందికి పట్టాభి షేకం, పేరుతో పట్టాలు పంపిణీ చేశారని, ఆరోజు కార్యక్రమానికి హాజరు కానివారికి తాను ఇప్పుడు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పట్టాలు లబ్ధిదారుల పేరుపై రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరిగిందని, పేదలకు అందించిన ఇంటి పట్టాతో కొన్ని లక్షల ఆస్తి వారికి అందించినట్లు అయిందన్నారు. పేదలకు భూమిపై శాశ్వత హక్కులు కల్పించడం జరిగిందని, ప్రభుత్వం ఉచితంగా అందచేసిన ఇంటి పట్టాతో లబ్ధిదారులు ఏదైనా కుటుంబ అవసరాలకు బ్యాంకుల నుంచి రుణాలు పొందొచ్చునని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చికే పేదల బతులకు ఆసరా దొరికిందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా రూ.4 వేలు పెన్షన్లు అందించడం జరుగుతోందని, ఎన్నికల హామీలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఇళ్ల పట్టాలు అందుకోలేని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే వెలగపూడి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు బాబు భరోసా... బాబు విజన్‌తోనే యువతకు బంగారు భవిత

**● యువతకు భరోసా సదస్సులో ప్రభుత్వ విప్ గణబాబు**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర సమగ్రాభివృద్ధి యువత ప్రతిభపైనే ఆధారపడి ఉందని, యువత ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, ఆయన పాలనే అసలైన భరోసా అని ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) స్పష్టం చేశారు. 'యువతకు భరోసా' కార్యక్రమంలో భాగంగా విశాఖ నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల, మహతి డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన టౌన్‌హాల్ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వేలాది మంది విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. విద్యార్థుల కెరీర్ ఆకాంక్షలు, భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ... గతంలో చంద్రబాబునాయుడు ఆలోచనతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్, హైటెక్ సిటీ అడుగుపెట్టాయని, తద్వారా అక్కడ నేడు లక్షలాది ఉద్యోగాలు, రాష్ట్రానికి 70 శాతం రాబడి సమకూరుతోందని గుర్తుచేశారు. అదే విజన్‌తో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతూ గూగుల్ వంటి అగ్రగామి సంస్థలతో పాటు ఫార్చ్యూన్ 500 బహుళజాతి కంపెనీలను రప్పిస్తున్నామని తెలిపారు.

**విశాఖలోనే ప్రపంచ స్థాయి ఉద్యోగాలు:**

విశాఖ యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు లేదా విదేశాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇక్కడే అత్యున్నత వేతనాలతో కూడిన నాణ్యమైన ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ కారిడార్లు, పారిశ్రామిక ప్రాజెక్టులతో విశాఖ రూపురేఖలు మారిపోతున్నాయని తెలిపారు. డిగ్రీ పూర్తయ్యే నాటికి వచ్చే దిగ్గజ ఎంఎన్‌సీలలో కీలక స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను సానబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

**ఏఐ యుగానికి సిద్ధం కావాలి:**

గతంలో కంప్యూటర్, ఐటీ రంగాలు తెచ్చిన మార్పును మించి నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సైన్స్ ఆధారిత విప్లవం ప్రపంచాన్ని నడిపిస్తోందన్నారు. వైద్యం, ఇంజనీరింగ్, డిజైనింగ్ సహా అన్ని రంగాల్లో ఏఐ కీలకంగా మారుతోందని, 'విజన్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గతంలో నగరంలో కనీస సదుపాయాలు, స్టార్ హోటళ్లు లేని పరిస్థితులు ఉండేవని, నేడు విశాఖ అంతర్జాతీయ ప్రమాణాలు సంతరించుకుంటోందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలు, పర్యాటకం విస్తరించడం ద్వారానే స్థానిక యువతకు ఉపాధి మార్గాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వివరించారు. ఉద్యోగాలు, ఇతర అంశాలపై రాజకీయ లబ్ధి కోసం కొందరు చేసే అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలను యువత ఏమాత్రం నమ్మవద్దని, యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు.

## అరకు కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించిన కిడారి




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం బీచ్ రోడ్డులో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో రూ.1.06 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అరకు వ్యాలీ కాఫీ కేఫ్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, డైరెక్టర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విశాఖ బీచ్ రోడ్డుకు వచ్చే పర్యాటకులు, ప్రజలకు అరకు వ్యాలీ కాఫీ రుచిని అందించడంతో పాటు, జీసీసీ ఆధ్వర్యంలో లభించే వివిధ గిరిజన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడమే ఈ కేఫ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కాఫీ కేఫ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ అరకు వ్యాలీ కాఫీతో పాటు జీసీసీ ఆధ్వర్యంలో లభించే వివిధ గిరిజన ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. ఫస్ట్ ఫ్లోర్‌లో కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. కాఫీ పంటను గిరిజన రైతులు ఏ విధంగా సాగు చేస్తారు, కాఫీ పండ్లను ఎలా సేకరిస్తారు, పంట దిగుబడి ఎలా వస్తుంది, సేకరించిన కాఫీని ఏ విధంగా ప్రాసెసింగ్ చేస్తారు అనే అంశాలను సందర్శకులకు ప్రత్యక్ష అనుభూతి కలిగించే విధంగా ప్రదర్శించనున్నారు. అరకు కాఫీ సాగు నుంచి కప్పులోకి వచ్చే వరకు జరిగే ప్రక్రియను ప్రజలకు, పర్యాటకులకు తెలియజేయడంతో పాటు, గిరిజన రైతుల కష్టం, వారి ఉత్పత్తులకు లభించే మార్కెటింగ్ అవకాశాలను వివరించేలా ఈ కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను రూపొందిస్తున్నట్లు కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. అరకు వ్యాలీ కాఫీకి మరింత ప్రాచుర్యం కల్పించడంతో పాటు, గిరిజన రైతులు ఉత్పత్తి చేసే వివిధ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు GCC చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్లు బొర్రా నాగరాజు, జీవుల నాయక్, కన్నప్ప రాజు, నిథమ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింగపల్లికి విద్యుత్ వెలుగులు.. రూ.3.92 కోట్లతో సబ్‌స్టేషన్‌కు శ్రీకారం

**●24 నెలల్లో విద్యుత్ ఛార్జీల పెంపు లేదు.. ప్రజలపై రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం తగ్గింపు: మంత్రి అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోటబొమ్మాళి మండలం వాండ్రాడ గ్రామ పంచాయతీ పరిధిలోని నరసింగపల్లి గ్రామంలో రూ.3.92 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నరసింగపల్లిలో సబ్‌స్టేషన్ నిర్మాణంతో పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, విద్యుత్ వోల్టేజీ సమస్యలు తగ్గి గృహ, వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.. రూ.176 కోట్లతో కోటబొమ్మాళి మండలంలో రోడ్ల అభివృద్ధి కోటబొమ్మాళి మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**సోలార్‌తో కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవచ్చు**

ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సౌర విద్యుత్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ కుటుంబాలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటిపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బీసీ కుటుంబాలకు రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు రాయితీ లేదా ఆర్థిక సహాయం అందించడంతో పాటు మిగిలిన మొత్తానికి బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. "నేను ఆచరించి చూపించిన తర్వాతే ప్రజలకు చెబుతున్నాను" అని మంత్రి పేర్కొన్నారు. నిమ్మడలోని తన నివాసం, కార్యాలయంపై సోలార్ ఏర్పాటు చేసుకోవడం వల్ల గతంలో నెలకు రూ.60 వేల వరకు వచ్చిన విద్యుత్ బిల్లు ప్రస్తుతం సుమారు రూ.1,200కు తగ్గిందని తెలిపారు. ప్రజలు కూడా సోలార్ విద్యుత్‌ను వినియోగించుకుని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

**24 గంటల విద్యుత్.. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్**

విద్యుత్ రంగంలో చంద్రబాబు నాయుడు 25 ఏళ్ల క్రితమే తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ బలోపేతమైందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం గృహాలకు నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వ్యవసాయ మోటార్లకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**నిమ్మడలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్**

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిమ్మడలోని పాత పీహెచ్‌సీ భవనంలో మరో వారం, పది రోజుల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, బయట ప్రాంతాల నుంచి సిబ్బందిని తీసుకురావాల్సిన అవసరం లేకుండా స్థానిక యువతకే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిక్షణ అనంతరం రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమలతో సమన్వయం చేస్తామని చెప్పారు. ప్రతి చెరువుకూ పైప్‌లైన్ ద్వారా సాగునీరు ఎత్తూరోళ్లపాడు/పెదబొమ్మిడి ఎత్తిపోతల పథకం నుంచి ప్రత్యేక మోటార్ ఏర్పాటు చేసి, ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా పంచాయతీ పరిధిలోని ప్రతి చెరువుకూ నేరుగా నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. నీటి వృథాకు అవకాశం లేకుండా చెరువులను నింపే విధంగా ప్రణాళిక రూపొందించామని, నెల రోజుల్లో నిధులు మంజూరు చేయించి వచ్చే ఏడాది నాటికి సాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**టెక్కలి నియోజకవర్గానికి రూ.624 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు**

హిరమండలం రిజర్వాయర్ నుంచి టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.624 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టు మంజూరైందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా 367 గ్రామాల్లో ట్యాంకులు నిర్మించి ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా శాశ్వతంగా తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, ఈ నెలాఖరు నుంచి పనులు ప్రారంభించి 15 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నీరందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటితో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించి ప్రాంతంలోని నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు176 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## 18 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**●నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, నీటిముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 33వ డివిజన్ పరిధిలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద రూ.72 లక్షలతో ఇంటర్‌లాకింగ్ టైల్స్‌తో ఫుట్‌పాత్ ఏర్పాటు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ 33వ డివిజన్‌లోని ఈ ప్రాంత ప్రజలు గత 18 ఏళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపై ప్రవహించే పరిస్థితి ఉందని, ఈ సమస్యను గుర్తించి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీల నిర్మాణ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నగరానికి అవసరమైన కనీస మౌలిక వసతులను కల్పించకుండా కేవలం సుందరీకరణ పనులకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు, పార్కులు వంటి మౌలిక వసతులపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో పరిస్థితులను స్వయంగా పరిశీలించామని, గత రెండేళ్లలో చేపట్టిన పనుల ఫలితంగా అనేక ప్రాంతాల్లో నీటిముంపు సమస్య తగ్గిందని తెలిపారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు. రామచంద్రరావుపేట--కంబాలచెరువు ప్రాంతాల్లో నీటిముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుమారు రూ.25 కోట్లతో మేజర్ డ్రైన్ నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ఈ డ్రైన్ పూర్తయితే కంబాలచెరువు పరిసర ప్రాంతాలు, ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయం వైపు, రామచంద్రరావుపేట తదితర ప్రాంతాల్లో నీటిముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. హైటెక్ బస్టాండ్ సమీపంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న నీటిముంపు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. పబ్లిక్ హెల్త్ విభాగం నుంచి రూ.6 కోట్లకు టెండర్ కేటాయింపు పూర్తయిందని, కార్పొరేషన్ తరపున మరో రూ.2 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మొత్తంగా రూ.8 కోట్లతో డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని, అక్టోబర్ మూడో వారంలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పనులు వేగంగా జరిగితే రెండున్నర నెలల్లోనే డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి హైటెక్ బస్టాండ్ పరిసరాల్లో నీటిముంపు సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. నగరంలో ఇంకా పరిష్కరించాల్సిన నీటిముంపు ప్రాంతాలు ఉన్నాయని, మార్కెట్ యార్డు, ఆర్‌టీఓ కార్యాలయం, కంబాలచెరువు, హైటెక్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే ఏడాది లోపల నగరానికి అవసరమైన కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## గోరంట్ల కాపు హాస్టల్ రోడ్డు నిర్మాణానికి కమిషనర్ సానుకూల స్పందన



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలోని గోరంట్ల ప్రాంతంలో ఉన్న గుంటూరు కాపు హాస్టల్‌కు వెళ్లే రహదారిని త్వరితగతిన నిర్మించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతూ ఏపీబీడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో, గుంటూరు కాపు హాస్టల్ కార్యదర్శి బాలిశెట్టి విజయకుమార్ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గత 12 సంవత్సరాలుగా గుంటూరు కాపు హాస్టల్‌ను గోరంట్ల ప్రాంతంలో నిర్వహిస్తూ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వసతి, భోజనం, విద్యా సదుపాయాలను అందిస్తున్నామని బాలిశెట్టి విజయకుమార్ తెలిపారు. హాస్టల్‌కు చేరుకునే రహదారి ప్రస్తుతం మట్టి రోడ్డుగా ఉండటంతో వర్షాకాలంలో బురదమయంగా మారి విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా వర్షాల సమయంలో రహదారి పరిసరాల్లో పాములు సంచరించే పరిస్థితులు ఉండటంతో విద్యార్థుల భద్రతపై కూడా ఆందోళన నెలకొంటోందని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, రహదారి నిర్మాణం అత్యవసరతను దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపై గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని HMA ప్రోగ్రామ్ ద్వారా రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల రాకపోకలకు ఎంతో కీలకమైన ఈ రహదారి నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన రాకపోకల తసౌకర్యం అందుబాటులోకి వస్తుందని బాలిశెట్టి విజయకుమార్ తెలిపారు.

## నాగులగూడెం చరిత్రలో తొలిసారి - ప్రధాన రహదారికి మహర్దశ!

**●పల్లె పండుగ 3.0తో ఎన్నో ఏళ్ల కల సాకారం - కోటీ 50 లక్షలతో సీసీ రోడ్డు! : ఎమ్మెల్యే రోషన్ కుమార్**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): నాగులగూడెం గ్రామం ఏర్పడిన నాటి నుండి ఆ గ్రామానికి వెళ్లడానికి ప్రధాన రహదారి అంటూ ఒక పక్కా రోడ్డు లేదు. సిసి రోడ్డు గానీ, బీటీ రోడ్డు గానీ ఇప్పటివరకు పడలేదు. కేవలం మట్టి రోడ్డుపైనే దశాబ్దాలుగా ప్రయాణం. ఎన్నో ఏళ్ల కన్నీటి గాథకు, గ్రామ చరిత్రలో తొలిసారిగా తెరదించారు చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్. పల్లె పండుగ 3.0లో భాగంగా నాగులగూడెం గ్రామ ప్రధాన రహదారికి మొత్తం కోటీ 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు కాగా... మొదటి విడతగా 50 లక్షల రూపాయల నిధులు విడుదల కావడంతో మంగళవారం ఎమ్మెల్యే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ... "నాగులగూడెం గ్రామం ఏర్పడినప్పటి నుండి ప్రధాన రహదారికి సిసి రోడ్డు లేదని తెలుసుకొని చాలా బాధేసింది. ఎన్నో ఏళ్లుగా ఆ గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి రాగానే వెంటనే పల్లె పండుగ 3.0లో కోటి 50 లక్షలు మంజూరు చేయించాను. మొదటి విడత 50 లక్షలతో పనులు ప్రారంభించాం, మిగిలిన నిధులతో పూర్తి రహదారిని త్వరలోనే నాణ్యతతో పూర్తి చేస్తాం" అని అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలో జాయిన్ అయినా ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పల్లె పండుగ 3.0తో గ్రామీణ రోడ్ల రూపురేఖలు మార్చుతాం

**కావాలి - ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్:**



దెందులూరు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం, రహదారుల ఆధునీకరణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం పోతునూరు గ్రామం నుంచి కేతవరం వరకు రూ.2 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రహదారి నిర్మాణ పనులకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోతునూరు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు పుష్పగుచ్ఛాలు అందజేసి మహిళల మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఎమ్మెల్యే చింతమనేని శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.

**సంక్రాంతి లోపే పనులు పూర్తి**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో దెందులూరు నియోజకవర్గంలో పల్లె పండుగ 3.0 కింద సుమారు రూ. 24 కోట్లకు పైగా విలువైన రోడ్ల పనులు మంజూరు చేయించామని తెలిపారు. పశువులు, గొర్రెలు, మేకల పెంపకందారుల సౌకర్యార్థం నియోజకవర్గానికి దాదాపు 300 వరకు గోకులాల షెడ్లను మంజూరు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. గతంలోనే పోతునూరు-కేతవరం రోడ్డు పక్కన డ్రైన్ వెంట ప్రొటెక్షన్ వాల్ నిర్మించి రోడ్డు నిర్మాణం కోసం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.3కోట్ల నిధులను మంజూరు చేయిస్తే, గత పాలకుల చేతకానితనం, నిర్లక్ష్యం వల్ల ఆ నిధులు ఖర్చు చేయకుండా పనులను నిర్వీర్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అనుసంధానత లేని గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే ప్రథమ ప్రాధాన్యత కింద రూ. 2.20 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. రాబోయే సంక్రాంతి పండుగ నాటికి ఈ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## తిరువూరు ప్రాంత విద్యుత్ అవసరాలకు 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ కీలకం

- **పెండింగ్ విద్యుత్ పనులన్నీ పూర్తి చేస్తున్న కూటమి ప్రభుత్వం: మంత్రి గొట్టిపాటి రవి**
- **తిరువూరు పారిశ్రామిక అవసరాలన్నీ తీర్చేందుకు చర్యలు: ఎంపీ కేశినేని శివనాథ్**



తిరువూరు (చైతన్యరథం): తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాస్ తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలోని ఏ.కొండూరు మండలంలో మంత్రి గొట్టిపాటి రవి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణారావుపాలెంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏ.కొండూరు మండలంలో నూతనంగా నిర్మించిన 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ తిరువూరు నియోజకవర్గానికి వచ్చి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి రవికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన సబ్‌స్టేషన్ వల్ల తిరువూరు ప్రాంత ప్రజలతో పాటు రైతులు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఈ సబ్‌స్టేషన్ ద్వారా తిరువూరుతో పాటు మైలవరం ప్రాంత ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. మంత్రి గొట్టిపాటి రవి విద్యుత్ శాఖ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సబ్‌స్టేషన్లతో పాటు కొత్తగా చేపట్టిన విద్యుత్ మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేస్తున్నారని ఎంపీ చిన్ని తెలిపారు. రానున్న రోజుల్లో గంపలగూడెంలో కూడా సబ్‌స్టేషన్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరువూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన విద్యుత్ మౌలిక వసతులను కల్పించి, పరిశ్రమల అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు.

**మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ...** ఏ.కొండూరు మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పనులు 2020లోనే ప్రారంభమైనప్పటికీ గత పాలకులు వాటిని పట్టించుకోకపోవడంతో పెండింగ్‌లో ఉండిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పనులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ టవర్ల నిర్మాణానికి సంబంధించి కొంతమంది రైతులు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు పెంచకుండా ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## నారాయణ ఆదేశాలతో.. ఉదయగిరికి 47-48 క్లస్టర్ తరలింపు

- ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బస్సుల ఏర్పాటు



నెల్లూరు (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గం, వరికుంటపాడు మండలం రామాపురం వేదికగా సెప్టెంబర్ 29న నిర్వహించనున్న 'పల్లె పండుగ--3.0' కార్యక్రమానికి 47-48 క్లస్టర్ నుంచి పెద్దఎత్తున తరలివెళ్లారు. మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు 47-48 క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, మహిళాశక్తి బృందం సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యేందుకు రెండు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. మహాలక్ష్మి గుడి సెంటర్, గుప్తా పార్క్ సెంటర్ నుంచి బస్సులకు జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రయాణికుల కోసం వాటర్ బాటిళ్లు, చికెన్ బిర్యానీ, కర్డ్ రైస్ తదితర ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో 47వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్, అధ్యక్షుడు చెంగయ్య, ఉపాధ్యక్షుడు మునిశేఖర్, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, యూనిట్ ఇన్‌చార్జి అద్దంకి చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీక్షించిన దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): స్థానిక టీడీపీ కార్యాలయం నందు పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ వీక్షించారు. మంగళవారం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ.11,085కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ దర్శి టీడీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌తో స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... పల్లె పండుగ 3.0 ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 60 పనులకు సంబంధించి మొత్తం 25 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి సొసైటీ అధ్యక్షులు కలువకొలను చంద్రశేఖర్, ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద మార్కాపురం పట్టణంలో ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణం కింద మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... మార్కాపురం పట్టణంలో ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా ప్రతి లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటికి 2 లక్షల 50 వేల రూపాయలు సబ్సిడీగా ప్రభుత్వం చెల్లిస్తుందని, మొత్తంగా మార్కాపురం పట్టణంలో 56 గృహాలకు ఒక కోటి 40 లక్షల రూపాయలు సబ్సిడీగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. భవిష్యత్తులో మార్కాపురం పట్టణంలో సొంత స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకము ద్వారా గృహ నిర్మాణాలు చేపడతామని, తద్వారా మధ్యతరగతి ప్రజలు పేద ప్రజలు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకుంటారని కూటమి ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని దీని ద్వారా ప్రతి ఒక్కరు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు.

## బీసీలకు పెద్దపీట వేసింది తెలుగుదేశమే : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి




రాజమహేంద్రవరం (చైతన్యరథం): బీసీలకు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత తెలుగుదేశం కల్పిస్తూ వస్తోందన్నారు. ఈవిషయంలో వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యే గోరంట్ల మంగళవారం ఉదయం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వర్గీయ ఎర్రన్నాయుడు మొదలుకుని ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడి వరకు ఎందరో బీసీ నాయకులను రాష్ట్ర, జాతీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని ప్రస్తావించారు. అలాగే కాపులకు కూడా తమ పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, ఆర్థిక వెనుకబడిన వర్గాలకు 10శాతం రిజర్వేషన్ ఇస్తే అందులో 5శాతం కాపులకు ఇచ్చింది టీడీపీయేనని ఎమ్మెల్యే గోరంట్ల స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో కాపులకు ఏమిచేశారని ఆయన ప్రశ్నించారు. కనీసం 5శాతం రిజర్వేషన్ కూడా అమలు చేయలేకపోయారని ఎమ్మెల్యే గోరంట్ల మండిపడ్డారు.

**టీటీడీ బోర్డులో బీసీలకే టీడీపీ ప్రాధాన్యత**

ఎక్కువ బడ్జెట్ గల టీటీడీ బోర్డులో టీడీపీ హయాంలో ఆదికేశవుల నాయుడు, పుట్టా సుధాకర్ యాదవ్‌లను టీటీడీ చైర్మన్‌లుగా నియమించిన విషయాన్ని ఎమ్మెల్యే గోరంట్ల గుర్తు చేశారు. వైసీపీ హయాంలో బీసీలకు టీటీడీ చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వలేక పోయిందని ఆయన ప్రశ్నించారు. కేవలం కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి తప్ప మరొకరు కనిపించలేదా అని ఆయన నిలదీశారు. కీలక పదవులు, చివరకు ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ విషయంలో కూడా ఒకే సామాజిక వర్గానికి ఇచ్చుకుంటూ పోయారు తప్ప బలహీన వర్గాలు అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు.

**34 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక ఎన్నికలు**

స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన 34శాతం రిజర్వేషన్‌ని వైసీపీ హయాంలో తగ్గించేస్తే ఎందుకు అడగలేదని ఎమ్మెల్యే గోరంట్ల ప్రశ్నించారు. ఇప్పుడు స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు పెట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. డీఎస్సీలో ఏదో జరిగిపోయినట్లు దుష్ప్రచారం చేయడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు. పైగా వైసీపీ కార్యకర్తలతో ఆందోళన చేయించి, ఢిల్లీలో జరిగిన జెన్ జి పరిణామాలను ఇక్కడ చూపించడానికి ప్రయత్నం చేసి, విఫలమయ్యారని ఎమ్మెల్యే గోరంట్ల పేర్కొన్నారు.

## పల్లె పండుగకు తరలిన టీడీపీ శ్రేణులు : భోజన ఏర్పాట్లను పరిశీలించిన దేవినేని ఉమా



పామూరు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం నుండి పల్లె పండుగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కందుకూరు పార్టీ శ్రేణుల కోసం పామూరు మండలం రాజా కొట్టాలు గ్రామంలో ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజన వసతి, ఇతర సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పల్లె పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కందుకూరు నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పార్టీ శ్రేణుల సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

## ఫిరంగిపురం మండలంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం



తాడికొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా తాడికొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఫిరంగిపురం మండలంలోని ఫిరంగిపురం గ్రామంలోని అల్లావారిపాలెం, కొత్తపేట ప్రాంతాలతో పాటు నుదురుపాడు గ్రామంలో రూ.1.10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా ఫిరంగిపురం మండలానికి రూ.2.83 కోట్లు, తాడికొండ నియోజకవర్గానికి మొత్తంగా రూ.7 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పల్లెల్లో అభివృద్ధి వెలుగులు... రూ.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దామచర్ల శ్రీకారం



ఒంగోలు (చైతన్యరథం): పల్లె పండుగ-3.0లో భాగంగా కొత్తపట్నం మండలం మాదనూరు గ్రామం నందు 5 కోట్లతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. పల్లెల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే శాశ్వత మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగానే పల్లె పండుగ-3.0 ద్వారా ఈ పనులు జరుగుతున్నాయి. వీబీజీ రామ్ జీ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు గ్రామ ఆస్తుల సృష్టికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు జనార్ధన్ తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గంలో ప్రతి స్థానాన్ని గెలుచుకుంటాం : గిడ్డి ఈశ్వరి

పాడేరు (చైతన్యరథం): పాడేరు నియోజకవర్గంలో ప్రతి స్థానాన్ని కూటమి కైవసం చేసుకుంటుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నుంచి మంగళవారం దరఖాస్తుల స్వీకరించారు. పాడేరులోని ఎస్ శంకరన్ ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. పాడేరు నియోజకవర్గం 5 మండలాల్లోనూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెబుతూ ఎవరెవరైతే ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయాలని ఆసక్తి చూపుతున్నారో వారి నుంచి దరఖాస్తు స్వీకరించిన తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, ఆంధ్రప్రదేశ్ విద్య పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నేడు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ వారితో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో అన్ని జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల నుంచి కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈరోజు ఎంపిటిసి, జెడ్పిటిసి సెగ్మెంట్ల వారీగా పోటీకి ఎవరు సన్నాయితంగా ఉన్నారన్న విషయాలపై చర్చించి వారి నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు.

## మనకు నీళ్లు రాకపోవడానికి పూర్తి పాపం వైసీపీ ప్రభుత్వానిదే

- ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను జగన్ నట్టేట ముంచారు : ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం (చైతన్యరథం): ఒక్క ఛాన్స్ ఇవ్వండి రాజన్న పాలన తీసుకువస్తాను అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఏ ఒక్కటి కూడా రైతులకు ఇవ్వకుండా, దాంతో పాటు బీటీపీ పనులను ఆపేసి రైతులను జగన్మోహన్‌రెడ్డి నట్టేట ముంచాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామంలో రాయలసీమ విజయీభవ కార్యక్రమంలో టమోటా, బొప్పాయి పంటలు సాగు చేసిన రైతుల పొలాల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మండల పార్టీ నాయకులతో కలిసి పర్యటించి వారితో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 10 జిల్లాలకు మేలు జరిగే అత్యంత గొప్ప పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రుల చేత మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ ప్రారంభం కాబోతోందని, ఈ పథకానికి కేంద్రం 40 వేల కోట్లు ఇవ్వనుండగా, బ్యాంకులు మరో 60 వేల కోట్లు రుణంగా అందించనుందని దీంతో రాయలసీమ, అనంతపురంతో పాటు మన కళ్యాణదుర్గం ప్రాంతానికి కూడా మేలు జరుగుతుందని, బీటీపీ పథకానికి, వ్యవసాయ పరికరాలు, హార్టికల్చర్ పంటల కోసం, రోడ్ల కోసం నిధులు రానున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు ఇవ్వకుండా వారు ఉన్నారనే సంగతి మర్చిపోయేలా చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలకు నిధులు ఇవ్వగా వైసీపీ సర్పంచులు ఇష్టానుసారంగా నిధులు తినేశారన్నారు..మాములుగా మన ప్రాంతానికి ఎలాంటి నీటి వనరులు లేవు కేవలం వర్షాధారం మీదనే ఆధారపడి పంటల సాగు చేస్తున్నామని అలాంటిది ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా మనకు మరింత ఎక్కువగా ప్రభావం పడిందని 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి చెరువులకు నీళ్లు ఇస్తామని అన్నారు. నీళ్లు వస్తే మన రైతులు మరింత నాణ్యమైన పంటలను పండించి అధిక దిగుబడులతో మరింత ఆదాయాన్ని పొందుతారని, రోడ్లు బాగుంటే మార్కెట్‌కు కూడా సరుకును త్వరగా తీసుకెళ్లిమంచి ధరలకు అమ్ముడు అవుతాయన్నారు.అంతే కాకుండా రాబోయే రెండేళ్లలో గ్రామాల నుంచి పంట పొలాలకు వెళ్లే దారులను కూడా నిర్మించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

## ఆకాంక్ష జిల్లాల్లో కడప దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎస్. సవిత



కడప (చైతన్యరథం): ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి నిదర్శనమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎస్. సవిత అభినందించారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో, మంత్రి ఎస్. సవిత అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ లు కడప ఆర్. ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బి. రాంగోపాల్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్, రాష్ట్ర షేక్స్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పి. రమేష్ నాయుడు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులతో పాటు.. జేసీ డా. నిధీమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఎఫ్ఓ గరుడ్ సంకేత్ సునీల్, డీఆర్వో మల్లికార్జునుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో జరుగుతున్న పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులను శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఎస్. సవిత సూచించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాలు, పట్టణ, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో అగ్రస్థానం..**

ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ వివరించారు. మార్చి 2026లో 80.06 కాంపోజిట్ స్కోర్ సాధించి అత్యధిక స్కోర్ నమోదైనట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తున్నట్లు వివరించారు.

## 20 సంవత్సరాల సమస్యకు కేవలం 3 నెలల్లోనే శాశ్వత పరిష్కారం

- కూటమి ప్రభుత్వంతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త వెలుగు..ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): 20 ఏళ్ల సమస్యకు కేవలం 3 నెలల్లోనే పరిష్కారం చూపించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబునగర్ లోని చైతన్య కాలనీలో నూతన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. 73.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మారిపోతున్నాయని.. పల్లెలకు కొత్త వెలుగు వచ్చిందన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి మొత్తం రూ.2.35 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. వీటితో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. మూడు నెలల క్రితం చైతన్య కాలనీకి పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వచ్చినప్పుడు, స్థానిక ప్రజలు తమ కాలనీలో రోడ్లు లేక పడుతున్న ఇబ్బందులను మా దృష్టికి తెచ్చారన్నారు. గత 20 ఏళ్లుగా ఇక్కడ రోడ్డు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారని.. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం.. కేవలం 3 నెలల స్వల్ప వ్యవధిలోనే నిధులు మంజూరు చేయించి, నేడు ఇక్కడ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఈ చైతన్య కాలనీ స్వల్ప వర్షాలకే ముంపునకు గురయ్యేదని, ఇప్పుడు కొత్తగా సీసీ రోడ్లతో పాటు పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నందున ఆ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ పల్లె పండుగ ప్రాధాన్యతను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలియజేశారు.

## స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి సమన్వయంతో పనిచేయాలి

- కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలి
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు




అనంతపురం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి నాయకుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం, మండలం, డివిజన్ స్థాయిలో కూటమి శ్రేణులను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పూల నాగరాజు పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతోందన్నారు. స్థానిక సంస్థల్లో కూడా కూటమి బలమైన పాలన అందించేలా ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన సూచించారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి అపోహలకు తావులేకుండా పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గోవుల సంరక్షణ కోసమే మినీ గోకులాలు

- రైతులకు ఆర్థిక భారం పడకుండా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది
- పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.11.33 కోట్లతో 529 మినీ గోకులాలు
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): పశుసంపదను సంరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.11.33 కోట్ల వ్యయంతో 529 మినీ గోకులాలు మంజూరయ్యాయని వారు వెల్లడించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండలంలోని బత్తలపల్లిలో రైతు ఎల్లయ్య పెడబల్లిలో రైతు దాసరి ఆంజనేయులు కోట్లపల్లిలో రైతు రామసుబ్బారెడ్డి నిడిమామిడిలో రైతు కాయం హరి గ్రామాల్లో నిర్మించిన మినీ గోకులాలకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, రైతులు తమ పశువులను వర్షాలు, ఎండలు, ఇతర వాతావరణ పరిస్థితుల నుంచి రక్షించుకునేందుకు మినీ గోకులాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పశువుల సంరక్షణకు అవసరమైన సదుపాయాలను కల్పించడం ద్వారా రైతులకు ఆర్థిక భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పాడి పశువుల పెంపకంతో రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం లభిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశుసంపద కీలకమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, పశు సంవర్ధక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, పశుసంపద అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. మినీ గోకులాలను రైతులు సద్వినియోగం చేసుకుని పశువులను ఆరోగ్యంగా సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు.

## "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో విద్యార్థులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన (చైతన్యరథం): బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో భాగంగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి, కళాశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో నూతన భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## బోస్టన్‌లో తానా న్యూ ఇంగ్లండ్ ఆధ్వర్యంలో

# 'నందమూరి అందగాడు'




◆ఎన్టీఆర్ పాటలతో అలరించిన గాయకులు
◆వర్ష హెచ్చరికలు ఉన్నా లెక్కచేయకుండా తరలివచ్చిన అభిమానులు
◆ఆ పాత మధురాలతో ఉత్సాహపరిచిన మధు చారి బృందం







**బోస్టన్:** అమెరికాలోని బోస్టన్‌లో 'నందమూరి అందగాడు' సంగీత కార్యక్రమం తెలుగు పాటల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. భారీ వర్షాల హెచ్చరికలు ఉన్నప్పటికీ కార్యక్రమానికి ప్రేక్షకులు హాజరై తెలుగు సినీ సంగీతంపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అమెరికాలోని అతిపెద్ద సాయిబాబా ఆలయంగా ప్రసిద్ధి చెందిన షిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో తానా న్యూ ఇంగ్లాండ్ ఆధ్వర్యంలో మధురవాణి మ్యూజికల్ గ్రూప్ సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని ఆణి ముత్యాల్లాంటి పాటలను ఒకే వేదికపై వినిపిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం సంగీతాభిమానులను ఆకట్టుకుంది. పాత తరం తెలుగు సినీ సంగీతంలోని మాధుర్యాన్ని నేటి తరానికి పరిచయం చేస్తూ సాగిన పాటలు ప్రేక్షకులను గత జ్ఞాపకాలలోకి తీసుకెళ్లాయి. వర్షం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రేక్షకులు కుటుంబ సమేతంగా కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రముఖ గాయకుడు మధు చారి నాయకత్వంలో మధురవాణి మ్యూజికల్ గ్రూప్‌నకు చెందిన 16 మంది ప్రతిభావంతులైన గాయకులు ఎన్టీఆర్ సినిమాల్లోని పలు ప్రసిద్ధ గీతాలను ఆలపించారు. ప్రేక్షకుల చప్పట్లతో వేదిక మార్మోగింది. ప్రతికూల వాతావరణం ఉన్నా ప్రేక్షకులు హాజరు కావడం నిర్వాహకుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో తానా న్యూ ఇంగ్లాండ్ కోఆర్డినేటర్లు మౌనిక మానుకొండ, యెండూరి శ్రీనివాస్, రావు యలమంచిలి, కృష్ణప్రసాద్ సోంపల్లి పాల్గొన్నారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్(టీఏజీబీ) అధ్యక్షురాలు సుధ ముల్పూర్ తన బృందంతో కలిసి కార్యక్రమానికి హాజరై కళాకారులు, నిర్వాహకులను అభినందించారు. ఆమెతో పాటు నలుగురు టీఏజీబీ మాజీ అధ్యక్షులు కూడా కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు. ఎస్4 మీడియా అండ్ సోర్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈవో శ్రీని బొల్ల కార్యక్రమానికి హాజరై కళాకారులను అభినందించారు. టీఏజీబీ మాజీ అధ్యక్షులు బాబురావు పొలవరపు పాల్గొన్న గాయకులు, కళాకారులకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంపై తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి తానా న్యూ ఇంగ్లాండ్ రీజియన్ నాయకత్వాన్ని, వాలంటీర్లను అభినందించారు. ప్రత్యేకంగా రమణ తిరు వీధి, త్రిభు పారుపల్లి, శ్రీనివాస్ కాకి, గోపీ నెక్కలపూడి, వేణు కూనంనేని తదితర వాలంటీర్ల సహకారాన్ని ప్రశంసించారు. కార్యక్రమాన్ని చక్కగా ముందుకు తీసుకెళ్లిన అరుణ్ ముల్పూర్ ఎంసీగా అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు పాటలు, ఎన్టీఆర్ చిత్రాలపై ఉన్న అభిమానాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ కార్యక్రమం బోస్టన్ తెలుగు సమాజంలో సాంస్కృతిక అనుబంధం మరోసారి ప్రతిబింబించింది. 'నందమూరి అందగాడు' కార్యక్రమం కేవలం ఒక సంగీత కార్యక్రమంగా కాకుండా తెలుగు సినీ సంగీత వైభవాన్ని, ఎన్టీఆర్ కళా వారసత్వాన్ని గుర్తుచేసిన ఒక ప్రత్యేక సాంస్కృతిక వేడుకగా నిలిచింది. 2027 మెగా ఈవెంట్‌ని తానా, మధురవాణి మ్యూజికల్ గ్రూప్ సమన్వయంతో ప్రేక్షకులని మరింత అలరించాలని ఆకాంక్షించారు.

**గాయకుల సందడి**

మధుచారి బృందంలో పాల్గొన్న వారిలో గాయకులు దినేష్ మఖిజా, సురేష్ దోనేపూడి, గోపి మాగులూరి, మూర్తి పరకాల, మానస పరకాల, వల్లీ అమరవాది, జగదీష్ బిసా, అపర్ణ రేపాక, ప్రశాంతి పుట్టగంటి, శాస్త్రి పుల్య, అపర్ణ పుల్య, ప్రవీణ్ పెద్ది, మానస కృష్ణ, సునీత తడకమల్ల, శ్రీనివాస్ బాల, పద్మజ బాల, బిఆర్ దేవి, అరుణ్ ముల్పూర్, సుధా ముల్పూర్, స్మితా చారి, రాధిక గోలీ, శాంతి కలతుర్, రేఖ మల్లాది, సంగీత శివపురపు తదితరులు ఉన్నారు. అలాగే కార్యక్రమంలో సౌండ్ సిస్టమ్‌కు మురళీ మక్తేదార్, మాధవి దోనేపూడి తదితరులు సహకరించారు.

## 3న బే ఏరియాలో
# ఆర్థిక సేవల మహాసభకు సన్నాహాలు

**అమెరికా:** కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రీమాంట్ వేదికగా అక్టోబరు 3న అత్యంత ప్రతిష్టాత్మకంగా వరల్డ్స్ బెస్ట్ బిజినెస్ ఆపర్చునిటీ ఇన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే పేరుతో భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు. ప్రముఖుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి రమణ సంచుల ఆర్గనైజర్‌గా వ్యవహరించనున్నారు. ఆర్ఎండీ కుమార్ వుటకూరి గెస్ట్ స్పీకర్‌గా విచ్చేస్తున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం గురించి నిర్వాహకులు మాట్లాడుతూ బే ఏరియాలో తెలుగు, భారతీయ కమ్యూనిటీలకు చెందిన ఎంతో ప్రతిభావంతులైన నిపుణులు ఉన్నారని తెలిపారు. చాలామంది తమ వృత్తిపరమైన ఉద్యోగాలతో పాటు అదనపు ఆదాయం లేదా  సొంతంగా వ్యాపారం చేయాలనే ఆలోచనతో ఉంటారని వెల్లడించారు. ఈ ఈవెంట్ ద్వారా అందరినీ ఒక్క చోట చేర్చి ఫైనాన్షియల్ సర్వీసెస్




ఇండస్ట్రీలోని అవకాశాలను పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మన కమ్యూనిటీలో డాక్టర్లు, ఇంజినీర్లు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు ఉన్నప్పటికీ సంప్రదాయ ఉద్యోగాలకు వెలుపల ఉండే అద్భుతమైన వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడమే ఈ వేడుక ముఖ్యఉద్దేశమని వివరించారు. గెస్ట్ స్పీకర్‌గా హాజరవుతున్న కుమార్ వుటకూరి కార్పొరేట్, వ్యాపార రంగంలో అపారమైన అనుభవం కలిగి ఉన్నారు. ఐటీ ఇండస్ట్రీలో అనేక సంవత్సరాలు పనిచేసి ఆ తర్వాత ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోకి అడుగుపెట్టారు. ఒక ఉద్యోగి స్థాయి నుంచి ఎంట్రప్రెన్యూర్‌గా ఎదిగే ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు, టీమ్ బిల్డింగ్, కుటుంబాలతో పనిచేయడం వంటి అంశాలపై ఆయన మాట్లాడనున్నారు. వ్యాపారం ప్రారంభించడానికి భారీ మూలధనం అవసరం లేదని..ప్రొఫెషనల్ లైసెన్సింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటివే ముఖ్యమని ఈ సెషన్ ద్వారా తెలియజేయనున్నారు. కేవలం జీతం కోసం పనిచేయడం కాకుండా కుటుంబ భద్రత, రిటైర్మెంట్ ప్లానింగ్, వెల్త్ అక్యుములేషన్, భావితరాలకు సంపదను ఎలా అందించాలనే అంశాలపై చర్చిస్తారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో టీమ్–బేస్డ్ ఆర్గనైజేషన్ ఎలా పనిచేస్తుంది, కమీషన్లు, ఓవర్‌రైడ్ కాంపెన్సేషన్ విధానాల గురించి స్పష్టత ఇస్తారు. బే ఏరియాలోని ప్రవాస భారతీయులు ఓపెన్ మైండ్‌తో వచ్చి సరైన నిర్ణయం తీసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.





## చెస్ క్రీడాకారుల కోసం

# తానా మిడ్ అట్లాంటిక్ శిక్షణ కార్యక్రమం

**అమెరికా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ వివిధ పోటీలను నిర్వహిస్తోంది. తాజాగా ఎలైట్ బ్రెయిన్స్ చెస్ కోచింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. నాలుగువారాల పాటు జరిగే ఈ శిక్షణ కోర్సును సెప్టెంబరు 26న ప్రారంభించారు. అక్టోబరు 17 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి 11 వరకు ఈ శిక్షణ ఉంటుంది. అద్భుతమైన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న వ్యోమ్ కొత్తపల్లిని తానా నాయకులు అభినందించారు. కరికులం రూపకల్పన, కోఆర్డినేషన్‌లో రోహన్ గుండూరు కీలకపాత్ర పోషిస్తున్నారు. బిగినర్ లెవెల్ కోచింగ్‌కు మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్న ప్రణవ్ కంతేటిని తానా నాయకులు అభినందించారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమానికి మెంటార్‌గా వ్యవహరిస్తున్న జోషువా అండర్సన్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, భాగస్వాములై మద్దతు తెలిపిన తానా మిడ్ అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, రంజిత్ మామిడి, ప్రసాద్ కొత్తపల్లిని తానా నాయకత్వం అభినందించింది.



# క్యాన్సర్ మందు తయారీ, అమ్మకంలో అంత వ్యత్యాసమా?

### కేంద్రంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం



న్యూఢిల్లీ: ఔషధాలు, వైద్య పరికరాల తయారీ, అమ్మకం ధరల వ్యత్యాసంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ముఖ్యంగా క్యాన్సర్ మందుల తయారీ ధరకు, వాటి ఎమ్మార్పీకి మధ్య భారీ వ్యత్యాసం ఉండటంపై కేంద్ర ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించింది. మందులు, వైద్య పరికరాల ధరలపై దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా క్యాన్సర్ మందు తయారీకి రూ.3 వేలు అవుతుండగా.. ఎమ్మార్పీ రూ.27 వేలుగా ఎలా నిర్ణయిస్తా రంటూ కేంద్రాన్ని నిలదీసింది. మందులు, వైద్య పరికరాలను నిత్యావసర సరకులుగా పరిగణించి వాటి ధరలను నియంత్రిం చేందుకు మరింత సమర్థవంతమైన విధానం ఎందుకు తీసుకు రావడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఔషధాల ధరల విషయంలో 16 శాతం పరిమితిని (క్యాపింగ్) ఎందుకు అమలు చేయడం లేదనీ ఆరా తీసింది. క్యాన్సర్ మందుల ఎమ్మార్పీలు వాటి తయారీ వ్యయంతో పోలిస్తే అనేక రెట్లు అధికంగా ఉండటంపై ఉన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని మందుల ధరలు తయారీ ధర కంటే పది రెట్లు అధికంగా ఉండటాన్ని ప్రస్తావిస్తూ.. ఇలాంటి భారీ వ్యత్యాసాలకు కారణమేంటని ప్రశ్నించింది. ప్రతి మందు, ప్రతి వైద్య పరికరం ప్రజలకు అవసరమైనదేనని.. అలాంటప్పుడు వాటిని డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదని నిలదీసింది. ఔషధాల రీటైలర్ ధరపై 16 శాతానికి మించి లాభం ఎందుకు ఉండాలన్న అంశాన్నీ ధర్మాసనం ప్రస్తావించింది. అధిక ఎమ్మార్పీల కారణంగా ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా ఖర్చు చేస్తున్న ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని అభిప్రాయపడింది. ఈ అంశంపై దాఖలైన పిటిషనర్ల వాదనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఔషధ తయారీదారులు, విక్రేతలు, ఆస్పత్రులు, రోగులు వంటి అన్ని పక్షాల ప్రయోజనా లను కాపాడే మార్గం కనుగొంటుందని ఆయన చెప్పారు. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 12కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## భారత సైన్యంపై ఉగ్రదాడి

### అరుణాచల్‌ప్రదేశ్‌లో ఒక జవాన్ మృతి



అరుణాచల్‌ప్రదేశ్: అరుణాచల్‌ప్రదేశ్‌లోని చాంగ్లాంగ్‌లో మంగళవారం భారత సైనికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో ఒక అస్సాం రైఫిల్ జవాన్ మృతి చెందారు. భారత్-మయన్మార్ సరిహద్దు వద్ద కంచె పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ 21 మంది అస్సాం రైఫిల్స్ జవాన్లు గస్తీ కాస్తున్నారు. కొందరు ఉగ్రవాదులు ఉదయం 6.30 నిమిషాలకు వీరిపై దాడికి పాల్పడ్డారు. ఇందులో హవిల్దార్ జంఖోకై కుకీ (42) అనే జవాను వీరమరణం పొందారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. మరో నలుగురు జవాన్లు గాయపడ్డారని తెలిపాయి. కాగా గాయపడ్డ జవాన్లను అధికారులు మిలిటరీ ఆసుపత్రికి తరలించారు. దాడి అనంతరం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భద్రతా దళాలు ఆపరేషన్లను చేపట్టాయి. ఎన్ఎస్‌సీ కే-వైఏ అనే మిలిటెంట్ గ్రూప్ ఈ దాడి చేసిందని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే దీని గురించి అస్సాం రైఫిల్స్ ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు.

### ఎన్ఆర్ఐ కోటా సీట్లలో

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు వర్తించవు




కర్ణాటక: ఎన్ఆర్ఐ కోటా సీట్లపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మెడికల్, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లోని ఎన్ఆర్ఐ సీట్లు ప్రత్యేక కేటగిరీ కిందకే వస్తాయని స్పష్టం చేసింది. ఈ సీట్లకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి రిజర్వేషన్లు వర్తిం చవని తెలిపింది. కళాశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, అదనపు నిధుల సమీకరణే ఎన్ఆర్ఐ కోటా సీట్ల ప్రధాన ఉద్దేశమని న్యాయస్థానం పేర్కొంది. 18 ఏళ్ల నీట్-యూజీ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. నీట్-యూజీ కౌన్సెలింగ్‌లో ప్రవాస భారతీయుల కోటా సీట్లకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు వర్తించవని కర్ణాటక హైకోర్టు ధార్వాడ్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎం. నాగప్రసన్న, జస్టిస్ హేమ కులకర్ణిలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఎన్ఆర్ఐ కోటా కింద సీట్ల కేటాయింపును ప్రత్యేక కేటగిరీగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొంది.

# హెలిప్యాడ్‌గా పాక్ బార్డర్ హైవే!



రాజస్థాన్: భారత ఆర్మీ స్థానిక జాతీయ రహదారిని తాత్కాలిక హెలిప్యాడ్‌గా ఉపయోగించి ఒక వినూత్న విన్యాసాన్ని చేపట్టింది. రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో ఉన్న దంతౌర్ వద్ద మంగళవారం నేషనల్ హైవే 911లో కొంత భాగాన్ని హెలికాప్టర్ల ల్యాండింగ్, టేకాఫ్‌ల కోసం వినియోగించారు. 2016 సెప్టెంబరు 28-29 రాత్రి ఉరి ఉగ్రదాడికి సమాధానంగా భారత సైన్యం లైన్ ఆఫ్ కంట్రోల్ దాటి చేసిన చారిత్రాత్మక 'సర్జికల్ స్ట్రైక్స్'కు 10 ఏళ్లు పూర్తయిన సందర్భంలో ఈ విన్యాసం జరగడం గమనార్హం. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ధ్రువ్, దాని సాయుధ రకం రుద్ర, చేతక్ హెలికాప్టర్లు ఈ విన్యాసాల్లో పాల్గొ న్నాయి. సాధారణ ఎయిర్‌ఫీల్డ్ లేదా హెలిప్యాడ్‌లు అందుబాటులో లేనప్పుడు, ప్రత్యామ్నాయంగా రోడ్లను ఉపయోగించి దళాల మోహరింపు, సహాయక చర్యలు ఎలా చేపట్టవచ్చో ఈ డ్రిల్ ద్వారా పరీక్షించారు. రాజస్థాన్ పశ్చిమ ఎడారి ప్రాంతమైన దంతౌర్‌లో ఎయిర్‌ఫీల్డ్‌ల సంఖ్య తక్కువగా ఉండటం, విస్తృతమైన విస్తీర్ణం కలిగి ఉండటం వల్ల సరిహద్దు రక్షణ దృష్ట్యా ఈ ప్రాంతం అత్యంత కీలకమైనదిగా మారింది.

## భారత్ సమస్యను అమెరికా అర్థం చేసుకోవాలి

### విదేశాంగ మంత్రి జైశంకర్



ఢిల్లీ: భారత్-అమెరికా సంబంధాల్లో ఉగ్రవాద అంశం అత్యంత కీలకమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. సరిహద్దు ఉగ్రవాదంపై తమ ఆందోళనలను అమెరికా తగినంతగా అర్థం చేసుకోకపోతే.. అది ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

న్యూయార్క్‌లో మంగళవారం ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు అత్యంత ముఖ్యమైన అంశాల్లో ఉగ్రవాద నిర్మూలన ఒకటని, దశాబ్దాలుగా పొరుగు దేశం నుంచి ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటు న్నామని జైశంకర్ పేర్కొన్నారు. భారత్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను భాగస్వామ్య దేశాలు అర్థం చేసుకోవడం, దాని తీవ్రతను గుర్తించడం అవసరమని చెప్పారు. 'భారత్‌కు ఎంతో ముఖ్యమైన అంశంపై భాగస్వామి దేశం తగినంత అవగాహన లేదా సానుభూతి చూపకపోతే.. అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది' అని జైశంకర్ అన్నారు.

భారత్-అమెరికా మధ్య వాణిజ్యం, రక్షణ, సాంకేతికత, వ్యూహాత్మక సహకారం వంటి అనేక అంశాల్లో సంబంధాలు కొనసాగుతున్నాయి. అదే సమ యంలో ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య సహకారం ఉంది. 2026 మేలో జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చల సందర్భంగా రెండు దేశాలు ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' వైఖరిని కలిగి ఉన్నాయని, సంబంధిత సంస్థల మధ్య సహకారం బలంగా ఉందని పేర్కొన్నా రు. అయితే భారత్ ఎదుర్కొంటున్న సరిహద్దు ఉగ్ర వాదం విషయంలో అమెరికా నుంచి మరింత అవగాహన అవసరమని జైశంకర్ తాజాగా స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ఖరారు




ఢిల్లీ: బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లో త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు మంగళవారం 10 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. అలాగే మేజర్ నామినీల పేర్లను కూడా ప్రకటించింది. బిహార్ నుంచి నామినీలుగా ఎంపికైన వారిలో నావల్ కిశోర్ యాదవ్, డాక్టర్ ఎన్‌కే యాదవ్ ఉన్నారు. ఇక యూపీ నుంచి నామినీలుగా ఎంపికైన వారిలో కేదార్ నాథ్ సింగ్, హరికిశోర్ తివారీతో పాటు మరో నలుగురు కూడా ఉన్నారు. అయితే, రెండు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు 10 మంది అభ్యర్థులుగా ప్రకటించినప్పటికీ వారి పేర్లను ఇంకా వెల్లడించలేదు. బిహార్‌లో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్ఠానం.. యూపీలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.

# బంగ్లాదేశ్‌కు ఊహించని షాకిచ్చిన పాకిస్థాన్



బంగ్లాదేశ్: పాక్‌తో స్నేహబంధాన్ని పెంచుకునేందుకు తహతహతహలాడుతున్న బంగ్లాదేశ్‌కు ఊహించని షాక్ తగిలింది. అణు ఇంధనంతో బంగ్లాదేశ్‌కు వెళ్లాల్సిన రష్యా విమానాన్ని తమ గగనతలం మీదుగా అనుమతించేందుకు పాక్ నిరాకరించింది. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్న పాకిస్థాన్ ఇందుకు గల కారణాన్ని కూడా వివరించకపోవడంతో బంగ్లాదేశ్ ప్రభుత్వం నోరెళ్లబెట్టింది. బంగ్లాదేశ్ ప్రస్తుతం విద్యుత్ కొరతతో సతమతం అవుతోంది. ఇటీవల నిర్మాణం పూర్తైన రూప్పూర్ అణుకేంద్రం రెండవ యూనిట్ నుంచి వీలైనంత త్వరగా ఉత్పత్తి ప్రారంభించాలని ప్రయత్నిస్తోంది. ఈ కేంద్రం నిర్మాణంలో రష్యా ప్రభుత్వ రంగ అణుఇంధన సంస్థ రోసాటమ్ కీలక పాత్ర పోషించింది. రోసాటమ్‌కు చెందిన ఓ విమానం అణుఇంధనంతో బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు సిద్ధం కాగా పాక్ చివరి నిమిషంలో మోకాలడ్డు పెట్టింది. అజర్‌బైజాన్, కజకస్థాన్, పాకిస్థాన్, భారత్ మీదుగా విమానం బంగ్లాదేశ్‌కు చేరాల్సి ఉన్నా పాక్ నిర్ణయంతో బ్రేకులు పడ్డాయి. దీంతో, బంగ్లాదేశ్‌లో అణు విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం మరింత ఆలస్యం కానుంది. రష్యా విమానానికి పాక్ అనుమతులు ఇవ్వకపోవడం నిజమేనని బంగ్లాదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి ఫకీర్ మెహబూబ్ ఆనమ్ తెలిపారు. చివరి నిమిషంలో అనుమతులను నిరాకరించారని చెప్పారు. ఇందుకు గల కారణాలను కూడా పాక్ చెప్పలేదని ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బంగ్లాదేశ్ అణు ఇంధన సంస్థ కూడా మౌనాన్నే ఆశ్రయించింది. అయితే, సాంకేతిక కారణాల వల్లే అనుమతులు రాకపోయి ఉండవచ్చని బంగ్లాదేశ్‌లోని పాక్ హైకమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో మరోమార్గంలో బంగ్లాదేశ్‌కు యూరేనియమ్‌ను తరలించేందుకు రోసాటమ్ నిర్ణయించింది.

# ఆ పరిస్థితే వస్తే చమురు అమ్మనివ్వం: ఇరాన్



టెహ్రాన్: పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ భద్రతకు విఘా తం కలిగిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ఏ ఒక్క మౌలిక సదుపాయం కూడా సురక్షితంగా ఉండదని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. 'మేము చమురు అమ్మలేని పరిస్థితి వస్తే ఈ ప్రాంతం నుంచి ఎవ్వరినీ కూడా చమురు అమ్మనివ్వం' అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాకర్ ఘలీబాఫ్ అమెరికాను తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇరాన్–ఇరాక్ యుద్ధంలో కీలకమైన అబాదాన్ ముట్టడిని గుర్తుచేశారు. 'బాథిస్ట్ (సద్దాం హుస్సేన్) దళాలు అబాదాన్ నగరానికి రవాణా మార్గాలను నిలిపివేసి చమురు శుద్ధి కర్మాగారంపై దాడులు చేసి నగరాన్ని స్వాధీనం చేసుకోవాలని చూశాయి. కానీ ఇరాన్ ప్రజలు, విప్లవ పోరాటయోధులు దృఢ సంకల్పంతో కేవలం 48 గంటల్లోనే ఏడాది పొడవునా సాగిన ఆ ముట్టడిని ఛేదించారని వివరించారు. నేడు కూడా అమెరికా.. ఇరాన్‌పై నౌకాదళ దిగ్బంధం, వైమానిక కారిడార్ల మూసివేత, తీవ్ర ఒత్తిడి ద్వారా ఆర్థిక దిగ్బంధం చేయడానికి ప్రయత్నిస్తోందని, 1980ల నాటి ప్లానింగ్, సైనిక వ్యూహాలతోనే అమెరికా ప్రయత్నాలను కూడా తిప్పికొడతా మన్నారు. అమెరికా నుంచి వచ్చే ఏ రకమైన దాడికైనా ఇరాన్ 'సత్వర, కచ్చితమైన, బాధాకరమైన రీతిలో సమాధానం ఇస్తుందని ఘలీబాఫ్ స్పష్టం చేశారు.

### ఉద్రిక్తతల మధ్య దౌత్యపరమైన పరిణామాలు

ఒకవైపు ఇరాన్ నుంచి హెచ్చరికలు వస్తుండగా, మరొకవైపు తెరవెనుక దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఖతార్ వేదికగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. న్యూక్లియర్ అంశంపై ఇరాన్ స్పష్టమైన హామీలు, పురోగతిని చూపిస్తేనే ఆంక్షల సడలిం పు, స్తంభింపజేసిన నిధుల విడుదలకు సిద్ధమని ఓ అమెరికా అధికారి తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు.

### ట్రంప్ అసంతృప్తి

హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ చేసిన ప్రతిపా దనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించారు. 'వారు ఒప్పందం చేసుకోవాలనుకుంటున్నారు,కానీ అదిమేము కోరుకునే ఒప్పందం కాదు. వారు పరిస్థితిని మెరుగుపర్చుకోలేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు అణు కార్యక్రమాలపై కాస్త సడలింపునకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, నిబంధనలు, అమలు చేసే సమయం విషయంలో ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. తాజా సమాచారం ప్రకారం అమెరికా అధికారిక స్పందన కోసం టెహ్రాన్ వేచి చూస్తోంది.

# స్పేస్ ఎక్స్ మరో మైలురాయి

## కక్ష్యలోకి అప్‌గ్రేడెడ్ ఉపగ్రహాలు

అమెరికా: స్పేస్ ఎక్స్ మరో మైలురాయిని అధిగమించింది. ఆ కంపెనీకి చెందిన భారీ రాకెట్ స్టార్‌షిప్ మొదటిసారిగా కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. అయితే ఒక ఇంజిన్‌లో సమస్యరావడంతో ప్రయోగాన్ని అనుకున్నసమయం కన్నా ముందుగానే ముగించారు. సోమవారం ఉదయం 7:49 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) దక్షిణ టెక్సస్‌లోని స్పేస్ ఎక్స్ స్టార్‌బేస్ కేంద్రం నుంచి రాకెట్‌ను రోదసిలోకి పంపించారు. ఇందులో 26 కొత్త తరం స్టార్‌లింక్ ఉపగ్రహాలు ఉన్నాయి. ఆ అప్‌గ్రేడెడ్ ఉపగ్రహాలను రాకెట్ విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అవి ఇప్పటికే ఉన్న స్టార్‌లింక్ నెట్‌వర్క్‌కు అనుసంధాన మయ్యాయి. ఈ ప్రయోగం తర్వాత స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ స్పందించారు. స్టార్‌షిప్ తొలి ఆర్బిటల్ ఫ్లైట్ విజయవంతమైందని ఆయన ఎక్స్‌లో తెలిపారు.



### 3 గంటలపాటే ప్రయోగం

ప్రయోగం ప్రారంభమైన కొద్దిసేపటికే స్టార్‌షిప్‌లోని ఆరు రాప్టర్ ఇంజిన్లలో ఒకటి పనిచేయడం మానేసింది. మొదట ఇంజినీర్లు రాకెట్‌ను కక్ష్యలోకి పంపే ప్రయత్నాన్ని ఆపాలనుకున్నా రు. డేటాను పరిశీలించిన తర్వాత పరిస్థితి నియంత్రణలో ఉందని భావించి ముందుకెళ్లారు. చివరకు స్టార్‌షిప్ కక్ష్యలోకి చేరింది. ఈ ప్రయోగం 10 గంటలు కొనసాగాల్సి ఉంది. సాంకేతిక కారణాల వల్ల 3 గంటలే సాగింది. 3 గంటల తర్వాత స్టార్‌షిప్‌ను హవాయి సమీపంలోని పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండ్ చేశారు. గంటకు 26,900 కిలోమీటర్ల వేగంతో భూవాతావరణంలోకి ప్రవేశించిన రాకెట్.. పసిఫిక్ మహాసముద్రంలో పేలిపోయింది. ఇక ఈ ప్రయోగంలో కొత్తగా 26 వీ3 స్టార్‌లింక్ ఉపగ్రహాలను వాడారు. ఇవి స్టార్‌లింక్ నెట్‌వర్క్‌లో భాగమవుతాయి. ప్రస్తుతం స్టార్‌లింక్ నెట్‌వర్క్‌లో 11,000కు పైగా శాటిలైట్లు ఉన్నాయి. స్టార్‌షిప్‌కు ఇది 14వ ప్రయోగం. ఇంతకుముందు జరిగిన ప్రయోగాల్లో స్టార్‌షిప్‌ను పూర్తి కక్ష్యలోకి పంపించలేదు. ఈసారి మాత్రం ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో కక్ష్యలోకి పంపించారు. భవిష్యత్తు లో మనుషులను చంద్రుడు, అంగారక గ్రహంపైకి పంపడమే స్టార్‌షిప్ లక్ష్యం. స్టార్‌షిప్ మిషన్‌పై స్పేస్‌ఎక్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ బ్రెట్ జాన్సన్ స్పందించారు. ఈ రాకెట్ ప్రయోగాన్ని తమ కంపెనీకి ఆదాయాన్ని తెచ్చిపెట్టే మిషన్‌గా ఆయన అభివర్ణించారు.




# అమెరికా మోస్ట్ వాంటెడ్

## నేరస్థుల జాబితాలో బిష్ణోయ్ గ్యాంగ్ లీడర్

అమెరికా: గ్యాంగ్‌స్టర్ సతీందర్ జీత్ సింగ్ అలియాస్ గోల్డీ బ్రార్‌ను అమెరికన్ ఫెడరల్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ పరారీలో ఉన్న మోస్ట్ వాంటెడ్ నేరస్థుల జాబితాలో చేర్చింది. అతడి ఆచూకీ తెలిపిన వారికి 1 మిలియన్ డాలర్ల రివార్డును కూడా ప్రకటించింది. ఎఫ్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తర అమెరికాలో బిష్ణోయ్ గ్యాంగ్ కార్యకలాపాలకు గోల్డీ బ్రార్ నేతృత్వం వహిస్తున్నాడు. అమెరికా, కెనడాలో పలు నేరాల వెనుక బిష్ణోయ్ గ్యాంగ్ ఉందని అధికారులు పేర్కొన్నారు. కాలిఫోర్ని యాలో ఈ గ్యాంగ్ పలు హింసాత్మక నేరాలకు పాల్పడిందని చెప్పారు. బ్రార్ ప్రమాదకారి అని, పరారీలో ఉన్నాడని ఎఫ్‌బీఐ పేర్కొంది. ప్రస్తుతం అమెరికాలోనే తలదాచుకుంటున్నాడని చెప్పింది. భారత్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ ముఠా గుట్టు రట్టు చేసేందుకు అమెరికా ఇటీవల ఏడాది పాటు ఆపరేషన్ హార్డ్‌బాల్ నిర్వహించింది. ఇందులో భాగంగా మొత్తం 37 మంది నిందితులను గుర్తించింది. బిష్ణోయ్ సహా మూడు గ్యాంగులకు సంబంధించిన వ్యక్తులపై అధికారులు జులైలోనే పలు ఆరోపణలతో కేసులు నమోదు చేశారు. బిష్ణోయ్ గ్యాంగ్‌కు బ్రార్ ఉత్తర అమెరికాలో నేతృత్వం వహిస్తున్నాడని ఎఫ్‌బీఐ పేర్కొంది. పోలీసు, రాజకీయ నాయకుల హత్యలు, కాల్పులు, కిడ్నాపింగ్ కేసులు, బలవంతపు వసూళ్లు, దాడులు, మాదకద్రవ్యాల అక్రమరవాణా కేసుల్లో బ్రార్ నిందితుడిగా ఉన్నాడని చెప్పింది. జూలై 1న బ్రార్‌పై అరెస్టు వారెంట్ కూడా జారీ అయ్యింది. బిష్ణోయ్ అంతర్జాతీయ నేరకార్యకలాపాల్లో కూడా బ్రార్ కీలకంగా ఉన్నాడని చెప్పింది.

# యూఎస్‌లో ఎస్సార్ గ్రూప్ అతిపెద్ద స్టీల్ ప్లాంట్



అమెరికా: భారతీయ మల్టీనేషనల్ కంపెనీ ఎస్సార్ గ్రూప్ అమెరికాలో భారీ పెట్టుబడులు పెట్టనుంది. తన అనుబంధ సంస్థ మెసాబి మెటాలిక్స్ ద్వారా అయొవా స్టేట్‌లో 18 బిలియన్ డాలర్ల (రూ.1.7 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టనుంది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆ పెట్టుబడులతో అయొవాలో మెసాబి మెటాలిక్స్ అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను నిర్మిస్తుందని ఆయన చెప్పారు. వైట్ హౌస్‌లోని ఓవర్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ప్లాంట్ ఏర్పాటుపై ప్రకటన చేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఆ ప్లాంట్‌లో 10 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని చెప్పారు. 'అమెరికా చరిత్ర లోనే అయొవా రాష్ట్రంలో మెసాబి మెటాలిక్స్ అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ విషయాన్ని వెల్లడిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద స్టీల్ ప్లాంట్లలో మెటాలిక్స్ ప్లాంట్ కూడా ఒకటి కాబోతుంది. అయితే, అమెరికాలో ఇప్పటివరకే అదే అతిపెద్ద ప్లాంట్' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# వెండి వెలుగులు



- **షూటింగ్‌లో ఇషాకు రజతం**
- **సత్తాచాటిన మురళీ, గుల్వీర్**
- **జావెలిన్ త్రోలో యశ్, రోహిత్ అదుర్స్**
- **రన్నర్ విత్య రికార్డు ప్రదర్శన**

తీవ్ర ఒత్తిడి.. నరాలు తెగే ఉత్కంఠ.. నాటకీయ పరిణామాల మధ్య ఐదు షూటాఫ్‌లు కాచుకొన్న హైదరాబాద్‌కు చెందిన పిస్టల్ షూటర్ ఇషా సింగ్.. ఎట్టకేలకు రజతంతో మురిసింది. హోరాహోరాగా సాగిన మహిళల 25 మీ. పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్లో ఇషా సింగ్ షూటాఫ్‌లో స్వర్ణం చేజార్చుకొంది. పసిడి పోరు చివరి సిరీస్‌లో ఇషా, చైనా షూటర్ జియారుగ్జువాన్ గ్జియావో 38 పాయింట్లతో గేమ్స్ రికార్డును సమం చేయడంతో.. ఫలితం షూటాఫ్‌కు దారి తీసింది. ఇందులోని ఐదు షాట్లలో సింగ్ మూడు మిస్ కాగా.. గ్జియావో రెండు షాట్లు మాత్రమే గురితప్పడంతో ఆమె అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకొంది. 2023 హాంగ్‌ఝౌ క్రీడల్లో కూడా ఇదే విభాగంలో సింగ్ రజతం సాధించింది. కాగా, 25 మీ. పిస్టల్ టీమ్ ఫైనల్లో ఇషా, మను బాకర్, రాహి సర్నోబాత్‌ల త్రయం 1727 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. ఒలింపిక్ పతక విజేత మను ఈ క్రీడల్లో ఒక్క పతకం కూడా సాధించలేక పోయింది



**ట్రక్ డ్రైవర్ కూతురు సంచలనం**

**పీటీ ఉష రికార్డు బద్దలు**

ఆసియా క్రీడల మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో తమిళనా డు అథ్లెట్ విత్యా రామ్‌రాజ్ రికార్డు ప్రదర్శనతో అదరగొట్టింది. 42 ఏళ్ల క్రితం స్ప్రింట్ దిగ్గజం పీటీ ఉష నెలకొల్పిన జాతీయ రికార్డును బద్దలుకొడుతూ కాంస్యం దక్కించుకొంది. విత్య 54.75 సెకన్ల వ్యక్తిగత బెస్ట్ టైమింగ్‌ను నమోదు చేసి మూడో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో 1984 ఒలింపిక్స్‌లో ఉష నమోదు చేసిన 55.42 సెకన్ల జాతీయ రికార్డును నిత్య అధిగ మించింది. కాగా, గత ఆసియా క్రీడల్లోనే విత్య..ఉష రికార్డును సమం చేసింది. అయితే, మూడేళ్ల తర్వాత అంటే.. ఈసారి ఆ టైమింగ్‌ను 0.67 సెకన్ల తేడాతో దాటేసింది. కోయంబత్తూరుకు చెందిన ట్రక్ డ్రైవర్ కూతురైన 28 ఏళ్ల విత్య.. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను దాటుకొని అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. తొలుత 100 మీటర్లు, 200 మీటర్ల రేసులో పోటీపడ్డ విత్య.. 2017లో 400 మీటర్ల హర్డిల్స్ విభాగానికి మారింది. అనతి కాలంలోనే తన ఈవెంట్‌లో అంచలంచెలుగా ఎదిగిన విత్య.. తాజా ప్రదర్శనతో దేశానికి మరో ఉషలా అవతరించింది.

**మెరిసిన పింకీ..**

కురాష్‌లో రెండు ఆసియాడ్ పతకాలు సాధించిన తొలి భారత అథ్లెట్‌గా పింకీ బల్హారా రికార్డులకెక్కింది. మహిళల 78 కిలోల్లో పింకీ కాంస్యం అందించింది. క్వార్టర్స్‌లో 3-0తో గరమ్ లిమ్ (కొరియా)పై గెలిచిన పింకీ.. సెమీ?సలో 0-5తో సుమిన్ మొ (కొరియా) చేతిలో ఓడి కాంస్యానికే పరిమితమైంది. 2018 జకార్తా క్రీడల్లో 52 కిలోల కేటగిరీలో పింకీ రజతం సాధించింది.

**మిక్స్‌డ్ రిలేలో ఫైనల్‌కు..**

అథ్లెటిక్స్ 4/100 మీ. మిక్స్‌డ్ రిలేలో గురీందర్‌వీర్ సింగ్, అభినయ రాజరాజన్, అనిమేష్ కుజుర్, హరిత భద్రతో కూడిన భారత జట్టు తుది పోరులో అడుగుపెట్టింది. భారత బృందం 41.54 సె.తో రేస్‌ను పూర్తి చేసి చైనా (41.52 సె.) తర్వాత హీట్-2లో రెండో స్థానం సాధించింది. ఓవరాల్‌గా థాయ్‌లాండ్, చైనా తర్వాత భారత జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఫైనల్లో కూడా సత్తా చాటితే మనకు మరో పతకం ఖాయం.

## అదరగొట్టిన ఆర్మీ షూటర్ నీరూ

**ఆసియా క్రీడల్లో భారత్‌కు స్వర్ణం**



ఆసియా క్రీడలు 2026లో భారత్ ఎదురుచూస్తోన్న స్వర్ణం ఎట్టకేలకు వచ్చింది. అదీ షూటింగ్‌లోని రైఫిల్, పిస్టల్ విభాగాల్లో కాదు.. ట్రాప్ ఈవెంట్‌లో! భారత ఆర్మీ షూటర్ నీరూ దండా మహిళల ట్రాప్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించింది. 26 ఏళ్ల నీరూ అద్భుత ప్రదర్శనతో ఆసియా రికార్డును కూడా బద్దలు కొట్టింది. దీంతో ఆసియా క్రీడలు ప్రారంభమైన పది రోజుల తర్వాత భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం దక్కింది. మంగళవారం జరిగిన ట్రాప్ షూటింగ్ ఫైనల్‌లో మొత్తం 30 షాట్లలో 28 లక్ష్యాలను ఛేదించి అగ్రస్థానంలో నిలిచిన నీరూ.. గత ఆసియా రికార్డును ఏకంగా నాలుగు షాట్ల తేడాతో అధిగమించింది. చైనాకు చెందిన సన్ యునాంగ్ 26/30 స్కోరుతో రజతం సాధించగా.. కువైట్‌కు చెందిన హజర్ అబ్దుల్మాలిక్ 21/25తో కాంస్య పతకం దక్కించుకుంది. అంతకుముందు మహిళల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లోనూ నీరూ భారత్‌కు రజతం అందించింది. నీరూ, ఆషిమా అహ్లావత్, మనీషా కీర్ కలిసి 328 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. 346 పాయింట్లతో చైనా స్వర్ణం దక్కించుకోగా.. 325 పాయింట్లతో కువైట్ కాంస్యం గెలుచుకుంది. ఒకేరోజు రెండు పతకాలు సాధించి నీరూ రికార్డు నెలకొల్పింది.

**తొలి భారత మహిళగా..**

ఆసియా క్రీడల చరిత్రలో ఇప్పటివరకు భారత మహిళా ట్రాప్, స్కీట్ షూటర్లెవరూ వ్యక్తిగత పతకం సాధించలేదు. ఈ లోటును నీరూ దండా తీర్చింది. పురుషుల విభాగంలో మాత్రం భారత్ గతంలో వ్యక్తిగత స్వర్ణాలు సాధించింది. 1978 ఆసియా క్రీడల్లో రణధీర్ సింగ్ పురుషుల వ్యక్తిగత ట్రాప్‌లో స్వర్ణం సాధించగా.. 2010 క్రీడల్లో రోంజన్ సోధీ డబుల్ ట్రాప్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచాడు.

## భారత మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్‌కు సిల్వర్



ఆసియా క్రీడలు-2026లో భారత షూటర్లు సత్తా చాటారు. మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ రజత పతకం సాధించింది. నీరూ దండా, ఆషిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కూడిన భారత బృందం 328 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 346 పాయింట్లతో చైనా స్వర్ణ పతకం దక్కిం చుకోగా.. 325 పాయింట్లతో కువైట్ కాంస్యం గెలుచుకుంది. భారత్ తరపున నీరూ ధాండా అత్యుత్తమ ప్రదర్శన చేసింది. మొత్తం 125 షాట్లలో 118 పాయింట్లు సాధించింది. వ్యక్తిగత క్వాలిఫికేషన్‌లో ఖతార్‌కు చెందిన రే బాసిల్‌తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచింది. అంతేకాకుండా ఆసియా క్రీడల క్వాలిఫికేషన్ రికార్డును కూడా నమోదు చేసింది. మహిళల ట్రాప్ వ్యక్తిగత విభాగంలోనూ నీరూ దండా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఎనిమిది మంది షూటర్లతో జరిగే ఫైనల్‌లో ఆమె బరిలోకి దిగనుంది. మరోవైపు ఆషిమా అహ్లావత్ 106 పాయింట్ల తో 16వ స్థానంలో, మనీషా కీర్ 104 పాయింట్లతో 23వ స్థానంలో నిలిచారు.

**పురుషుల టీమ్ ఆరో స్థానం**

గత ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన పురుషుల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. శపథ్ భరద్వాజ్, కైనన్ చెనై, అహ్వార్ రిజ్వీ కలిసి 339 పాయింట్లు సాధించడంతో భారత్ ఆరో స్థానంలో నిలిచింది. 355 పాయింట్ల తో కువైట్ స్వర్ణం, 349 పాయింట్లతో ఖతార్ రజతం, 348 పాయింట్లతో కజకిస్థాన్ కాంస్యం సాధించాయి. అయితే వ్యక్తిగత విభాగంలో శపథ్ భరద్వాజ్ ఫైనల్‌కు చేరాడు. క్వాలిఫికేషన్‌లో ఎనిమిదో స్థానంలో నిలిచిన 24 ఏళ్ల మీరట్ షూటర్.. చివరి రెండు బెర్తుల కోసం జరిగిన షూటాఫ్‌లో పోటీ పడ్డాడు. అందులో మహ్మద్ అల్ రుమైహీని వెనక్కి నెట్టి ఎనిమిదో స్థానాన్ని దక్కించుకున్నాడు.

## లాంగ్ జంప్‌లో గుల్వీర్‌కు రజతం



అంచనాలకు తగ్గట్టే లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ రజతం సాధించాడు. గత క్రీడల్లోనూ రజత పతకం సొంతం చేసుకొన్న శ్రీశంకర్ రెండో ప్రయత్నంలో 8.07 మీటర్లు దూకి ద్వితీయ స్థానంలో నిలిచాడు. అయితే, నాలుగో ప్రయత్నంలో కాలికి దెబ్బ తగలడంతో.. మళ్లీ దూకే సాహసం చేయలేదు. చైనా జంపర్ యుహావ్ షి (8.17 మీ.) స్వర్ణం, ఉజ్బెకిస్థాన్ అథ్లెట్ అన్వర్ అన్వరోవ్ (8.06 మీ.) కాంస్యం సాధించారు. కాగా, లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ ఈ క్రీడల్లో రెండో రజతం సొంతం చేసుకొన్నాడు. 1500 మీ. రేస్‌లో గుల్వీర్ 3 నిమిషాల 36.72 సెకన్ల వ్యక్తిగత బెస్ట్ టైమింగ్‌తో రెండో స్థానంలో నిలిచాడు. 10000 మీ. రేస్‌లో కూడా గుల్వీర్ రజతం సాధించిన సంగతి తెలిసిందే. మహిళల 5000 మీ. రేస్‌లో పారుల్ 15 నిమిషాల 14.61 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం సాధించింది. 3000 మీ. రేస్‌లో కూడా ఆమె కంచు పతకం దక్కించుకొంది. పురుషుల జావెలిన్ త్రోలో యశ్‌వీర్ (85.72 మీ.), రోహిత్ (84.35 మీ.) రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజత, కాంస్యాలు సాధించారు. శ్రీలంక త్రోయర్ రుమేష్ పతిరగే (88.55 మీ.) స్వర్ణం ఎగరేసుకుపోయాడు.

**అతడు లేకపోతే కష్టమే..**

## సెలెక్టర్లకు అశ్విన్ డైరెక్ట్ మెసేజ్



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే ప్రపంచకప్‌కు భారత జట్టులో కుల్‌దీప్ యాదవ్ తప్పక ఉండాలని స్పష్టం చేశాడు. అతడి అనుభవం, సామర్థ్యాన్ని పక్కన పెట్టి ప్రపంచకప్‌కు వెళ్లడం సరికాదని అన్నాడు. వెస్టిండీస్‌తో తొలి వన్డేలో కుల్‌దీప్ నాలుగు వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన సంగతి తెలిసిందే. 'వెస్టిండీస్‌పై తొలి వన్డేలో తీసిన నాలుగు వికెట్ల విషయాన్ని పక్కన పెట్టండి. చాలామంది ఇది కుల్‌దీప్ పునరాగమనం అంటున్నారు. కానీ ఇది అలాంటిది కాదు. అతడు ఇప్పటికే దాదాపు 200 వికెట్లు సాధించాడు. కుల్‌దీప్ ఛాంపియన్ స్పిన్నర్. అతడు లేకుండా మనం ప్రపంచ కప్‌కు వెళ్లలేం. కుల్‌దీప్ బౌలింగ్‌లో ఎలాంటి మార్పు లేదు. గతంలో ఎలా ఉన్నాడో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాడు. భవిష్యత్తులోనూ అదే స్థాయిలో ప్రదర్శన చేస్తాడు. దీనికి భిన్నంగా ఎవరూ మాట్లాడినా నేను అంగీకరించను. వెస్టిండీస్ బ్యాటింగ్ లైనప్ కుల్‌దీప్ సామర్థ్యానికి సరితూగేది కాదు. అయినప్పటికీ అతడు కౌంటీ క్రికెట్ ఆడి వికెట్లు తీశాడు. ఆ ఫలితమే ఇప్పుడు కనిపిస్తోంది' అని అశ్విన్ వివరిం చాడు. ఇదిలా ఉండగా, భారత్-వెస్టిండీస్ మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 తేడాతో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లో రెండో వన్డే బుధవారం గువాహటి వేదికగా జరగనుంది.

# బాలకృష్ణ విషయంలో మణిశర్మను తమన్ క్రాస్ చేస్తాడా!?



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణకు ఎవరైనా నచ్చారంటే... మరో ఆలోచన లేకుండావాళ్ళను ఎంకరేజ్‌చేస్తూనే ఉంటారు. గడిచిన రెండున్నర దశాబ్దాలలో అలా బాలకృష్ణ అభిమానించి, వరుసగా అవకాశాలిచ్చిన ఇద్దరు సంగీత దర్శకులు రేర్ రికార్డ్‌నుసొంతం చేసుకున్నారు. వారిద్దరూ గురుశిష్యులైన మణిశర్మ, తమన్ కావడం విశేషం. మెలోడీ బ్రహ్మ మణిశర్మకు బాలకృష్ణతో ప్రత్యేక అనుబంధం ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన తొలి చిత్రం 'సమరసింహారెడ్డి' ఈ సినిమా 1999లో సంక్రాంతి కానుకగా విడుదలైంది. బాలకృష్ణ కెరీర్‌లో సరికొత్త రికార్డులు సృష్టించి మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. దాంతో బాలకృష్ణ చిత్రానికి మణిశర్మ తన మ్యూజిక్‌తో భలే మ్యాజిక్ చేశాడని అంతా అనుకున్నారు. అయితే వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రావడానికి రెండేళ్ళు పట్టింది. అదే 2001లో వచ్చిన 'నరసింహనాయుడు'. విశేషం ఏమంటే... ఆ తర్వాత వరుసగా బాలకృష్ణ ఐదు సినిమాలకు మణిశర్మ సంగీతాన్ని ఇచ్చారు. అవి 'భలేవాడివి బాసు, సీమ సింహం, చెన్నకేశవరెడ్డి, పల్నాటి బ్రహ్మానాయుడు, లక్ష్మీ నరసింహ' చిత్రాలు. ఇందులో 'నరసింహ నాయుడు, లక్ష్మీ నరసింహ' చిత్రాలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. 'చెన్నకేశవరెడ్డి' సైతం మంచి విజయాన్నే అందుకుంది. అయితే మిగిలిన మూడు చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా బాలకృష్ణ ఆ జయాపజయాలను దృష్టిలోపెట్టుకోకుండా వరుసగా ఆరు సినిమాలకు సంగీతం సమకూర్చే బాధ్యతను మణిశర్మకు ఇచ్చా రు. మణిశర్మ శిష్యుడు తమన్ సైతం తెలుగు సినిమా రంగంలో సంగీత దర్శకుడిగా మంచిగుర్తింపు తెచ్చుకున్నారు. అయితే బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించే అవకాశం తమన్‌కు కాస్తంత ఆలస్యంగానే వచ్చింది. వీరిద్దరి కాంబినే షన్‌లోవచ్చిన మొదటిసినిమా 'డిక్టేటర్'. ఇది 2016 సంక్రాంతికి విడుదలైంది. బాలకృష్ణ - మణిశర్మ కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'సమరసింహారెడ్డి' కూడా పొంగల్ కే రిలీజ్ కావడం విశేషం. అయితే 'సమరసింహారెడ్డి' స్థాయి విజయా న్ని 'డిక్టేటర్' అందుకోలేదు. అయినా బాలకృష్ణ దానిని దృష్టిలో పెట్టకోకుండా తమన్‌కు అవకాశాలు ఇచ్చారు. అలా వారి నాన్ స్టాప్ కాంబో 'అఖండ' తో శ్రీకారంచుట్టుకుంది.'అఖండ' సినిమా తర్వాత వచ్చిన 'వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి,డాకూ మహారాజ్, అఖండ 2' చిత్రాలకు తమన్ వరుసగా స్వరాలు సమకూర్చారు. ఇందులో ఒక్క 'అఖండ 2' మాత్రమే ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. బాలకృష్ణ-మణిశర్మ కాంబినేషన్‌తో పోల్చితే... వరుసగా సంగీతం అందించి న చిత్రాలలో బాలకృష్ణ-తమన్ కాంబోలో వచ్చిన చిత్రాలే ఎక్కువ విజయవంతం అయ్యాయి. ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'దాదా' సినిమా సెట్స్ మీద ఉంది. డిసెంబర్ 24న విడుదల కాబోతున్న ఈసినిమాకు కూడా తమనేసంగీతం అందిస్తున్నారు. ఇది వీరిద్దరి కాంబోలో వరుసగావస్తున్న ఆరోసినిమా ఇది. అంటే మణిశర్మరికార్డ్‌ను ఆయన శిష్యుడు తమన్ సమం చేశాడు. ఒకవేళ బాలకృష్ణ నెక్ట్ మూవీకి కూడా తమనే సంగీతం అందిస్తే... మణిశర్మ రికార్డ్‌ను క్రాస్ చేసినట్టు అవుతుంది. బాలకృష్ణ-తమన్‌కు మంచిగా సింక్ అయ్యిందని సినీజనాలు భావిస్తున్నారు. అందుకనే సరదాగా అతన్ని 'నంద మూరి తమన్' అని పిలుస్తుంటారు. బాలకృష్ణ మనసెరిగి మెసులుకునే తమన్... మణిశర్మ రికార్డ్‌ను క్రాస్ చేసినా ఆశ్చర్య పోనక్కర్లేదన్నది ఇండస్ట్రీ వర్గాల మాట. మరి ఏమౌతుందో చూడాలి.

# కామ్రేడ్ కల్యాణ్ పాట విడుదల



విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శ్రీవిష్ణు ఇప్పుడు 'కామ్రేడ్ కల్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జానకీరామ్ మారెళ్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్నారు. రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'ఎత్తర ఎత్తు.. పిడికిలి ఎత్తు.. ఎత్తర ఎత్తు ఎర్రజెండా ఎత్తు..' అంటూ సాగే ఆవేశపూరితమైన పాటను చిత్ర బృందం విడుదల చేసింది. విజయ్ బుల్గనిన్ స్వరపరిచిన ఈ గీతానికి ప్రముఖ రచయిత భాస్కరభట్ల సాహిత్యం అందించారు. నల్గొండ గద్దర్ నర్సన్న తనదైన ఆవేశభరితమైన గాత్రంతో ఈ పాటను ఆలపించారు. పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగుతున్న ఈ పాటలోని పదాలు, బాణీ, గాయకుడి గంభీరమైన వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# తెలుగు వారు.. నన్ను అమ్మలా ఆదరిస్తున్నారు



గాయని చిత్ర మరోమారు హైదరాబాద్ వాసులను తన గానామృతంతో మురిపించేందుకు సిద్ధమయ్యారు. నవంబరు చిత్రామృతం 3.0 పేరిట సంగీత విభావరి నిర్వహించబోతున్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో ఓ స్టూడియోలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్రతో పాటు నిర్వాహక సంస్థలు జోరా, ఎన్ చాట్ మీడియా ప్రతినిధులు వినయ్‌రెడ్డి, సంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించబోయే అతి పెద్ద సంగీత విభావరిగా ఇది నిలవనుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పలువురు గాయని చిత్ర అభిమానులు ఆమె పాడిన గీతాలతో ఓ మ్యాషప్ చేసి వినిపించారు. 'తెలుగు అనగానే నాకు గుర్తొచ్చేది ఇక్కడివారు నా మీద చూపించే అభిమానమే. నేను ఎక్కడికెళ్లినా తెలుగు వారు నన్ను అమ్మలా ఆదరిస్తున్నారు. నా ముఖ కవళికలను బట్టే శ్రీకృష్ణలాంటి సింగర్లు నాకేం కావాలో అర్థం చేసుకోవడం నా అదృష్టం' అని ప్రముఖ గాయని కె.ఎస్ చిత్ర అన్నారు. త్వరలో 'చిత్రామృతం 3.0' సంగీత కచ్చేరి జరగనున్న సందర్భంగా ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పలు విషయాలను పంచుకున్నారు. 'ఎంత పెద్ద గాయనీగాయకులకైనా స్టేజ్ ఫియర్ కొంచెం ఉండాలి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు కూడా స్టేజ్ ఎక్కడానికి ముందు కడుపు మీద చేయి పెట్టుకుని కనిపించేవారు. స్టేజ్ ముందున్న అంత మంది ప్రేక్షకులను మెప్పించడం మాటలు కాదు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ప్రతి రోజూ సాధన చేయాలి' అని అన్నారు.

కెరీర్‌లో ఎంతో కష్టపడి పాడిన పాటలున్నాయని, కొన్నిసార్లు పాటలు పాడాక భావోద్వేగానికి గురైన సందర్భాలున్నాయని తెలిపారు. 'నువ్వే కావాలి' చిత్రంలో 'కళ్లల్లోకి కళ్లు పెట్టి చూడవెందుకు' అనే పాట పాడిన తర్వాత ఏడుపు ఆగలేదని తెలిపారు. ఇటీవల కన్నుమూసిన ప్రముఖ గాయని జానకి గురించి మాట్లాడుతూ 'జానకిగారు నాకు మాతృ సమానురాలు. ఆమెను మానసిక గురువుగా భావిస్తుంటాను. అవిడ కన్ను మూశాక నేను చేసిన ప్రతి కచ్చేరిలోనూ ఆమె పాటలను పాడుతున్నాను' అని చెప్పారు.

# సిటీ బస్సులు ఎక్కిన రోజులు మరచిపోలేను



'నేను కోడంబాక్కం మీనాక్షి కాలేజీ బస్టాపులో పరిగెత్తుకుంటూ వెళ్లి సిటీ బస్సులు ఎక్కిన రోజులు మరచిపోలేను. ఇక్కడి చాట్, ఇడ్లీ, దోశ, ఐస్క్రీమ్‌లు అంటే ఎంతో ఇష్టం. ఇక్కడే సినిమాలో ఏబీసీడీలు నేర్చుకున్నాను' అని ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఆర్కా మీడియా వర్క్స్ బ్యానరుపై శశాంక్ యేలేటి దర్శకత్వంలో ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో ఎస్ఎస్ కార్తికేయ, శోభు యార్ల గడ్డ, ప్రసాద్ దేవినేని సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'.ఈచిత్రానికి కాలభైరవ సంగీతం. తమిళం, తెలుగు, మలయాళం భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ ఇటీవల చెన్నైలో జరిగింది. ఇందులో హీరో సూర్య ముఖ్యఅతిథిగా, ఎస్ఎస్ రాజమౌళి దంపతులతో పాటు ఎస్ఎస్ కార్తికేయ, హీరో ఫహద్ ఫాజిల్, సారా పలేకర్, సౌరభ్, వేల్స్ ఫిల్మ్స్ అధినేత ఐసరి కె.గణేశ్, శక్తి ఫిల్మ్స్ అధినేత బి.శక్తివేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాజమౌళి మాట్లాడుతూ 'ఒక సారి ఒక గొప్ప ఆర్కిటెక్ట్ నాతో ఇలా అన్నారు. 'మీరు మీ గోరు మీద ఒక భవనం రూపు రేఖలను గీయగలిగితే అదే అత్యుత్తమ భవనం' అని. ఇది నా చిత్రాలకు కూడా వర్తిస్తుంది. రెండున్నర గంటల సినిమాను రెండు లేదా మూడు లైన్స్‌లో కథ చెప్పాలి. ఈ సినిమా దర్శకుడు శశాంక్‌కు ఇదే నేను చెప్పాను. ఈ సినిమా కథను దర్శ కుడు ఒకే ఒక్క వాక్యంలో చెప్పారు. 'ఒక దెయ్యాన్ని కిడ్నాప్ చేసిన మనిషి కథ ఇదే దర్శకుడు చెప్పిన వన్‌లైన్ స్టోరీ. ఆ ఒక్క వాక్యంలోనే అందులోని భావాలన్నీ నా మదిలో మెదిలాయి. అందుకే ఈ కథ చాలా బాగుంది. ఆ తర్వాత ఈ సినిమా పని మొదలైంది. ఈ సినిమా నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. 'వారణాసి' సినిమా అప్ డేట్ గురించి మాట్లాడితే ఈ సినిమా గురించి మరిచిపోతారని తెలిపారు.

# రోషన్ - ప్రీతి ముకుందన్ కెమిస్ట్రీ అదిరింది

యువ కథానాయకుడు రోషన్ మేకా, అందాల భామ ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న సరికొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం 'ఏమో ఏమో ఇది'. ఇప్పటివరకు సస్పెన్స్, యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన దర్శకుడు శైలేష్ కొలను తొలిసారిగా పూర్తిస్థాయి రొమాంటిక్ కామెడీ జోనర్‌లో చేస్తున్న ప్రయోగం కావడంతో ఈ చిత్రంపై పరిశ్రమలో మంచిఅంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఏమో ఏమో ఇది అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది.మంచు కొండలు, అందమైన కేబిన్స్, మనోహరమైన వంతెనల నేపథ్యంలో చిత్రీకరించిన ఈ మెలోడీ పాటలో నటీనటుల మధ్య ఉన్న కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతోగానో ఆకట్టుకుంటోంది. పాపులర్ మ్యూజిక్ డైరెక్టర్ హేషామ్ అబ్దుల్‌వహాబ్ అందించిన ఈఆహ్లాదకరమైన స్వరాలకు ప్రముఖగాయకులు కార్తీక్, రమ్యబెహరా తమ మంత్రముగ్ధమైన గొంతుతో ప్రాణంపోశారు. వినగానే ఆకట్టుకునేలా ఉన్న ఈ టైటిల్ ట్రాక్ సంగీతాభిమానుల గుండెలను పిండేస్తోంది. శైలేష్ కొలను మార్క్ టేకింగ్, రోషన్-ప్రీతిల కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని ఈ సాంగ్ చూస్తుంటే తెలుస్తోంది. మనోహరమైన దృశ్యాలు, రోషన్-ప్రీతి లవ్లీ కెమిస్ట్రీ, హేషామ్ అందించిన సోల్‌ఫుల్ ట్యూన్ ఈ పాటను సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిల బెట్టాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న ఈ క్యూట్ లవ్ స్టోరీని అక్టోబరు 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో రోషన్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

